TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం మార్చి 01, 2026 | సంపుటి :01 | సంచిక :42 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1:00

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,







## సామర్లకోట బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.. 21 మంది మృతి

సామర్లకోట గ్రామీణం: కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. మండలంలోని వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది.



2లో

### వేట్లపాలెంలో పేలుడు.. మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన ప్రధాని



సామర్లకోట: కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

2లో

### 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ



**అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం**

**కాకినాడ ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి**

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు.

2లో

## వేట్లపాలెం పేలుడు ఘటన.. పరారీలో యజమాని

సామర్లకోట: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటనపై ఆర్‌డీవో మల్లిబాబు స్పందించారు.

2లో

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్

దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్ జరుగుతోన్న వేళ ఎపి రాష్ట్రంలోనూ టీకా కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి సిహెచ్‌సిలో హెచ్‌పివి వేక్సినేషన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..గర్భాశయ కేన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్స్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే జీవితాంతం రక్షణ ఉంటుందని చెప్పారు. బాలికలు, వారి తల్లితండ్రులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు. చీపురుపల్లి సిహెచ్‌సి పరిశుభ్రంగా ఉందని సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చీపురుపల్లి సిహెచ్‌సిలో ప్రారంభించిన చంద్రబాబు

## ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

- ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్దతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లీయర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి



మిగతాది 2లో

### జనసేన కార్యాలయంలో ఘటన.. భద్రతాసిబ్బందిపై చర్యలు



అమరావతి: మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలోకి ఓ వ్యక్తి చొరబడి కార్లు ధ్వంసం చేసిన ఘటనలో అధికారులు చర్యలు చేపట్టారు. భద్రతా విభాగం నుంచి ఐదుగురిని మాతృశాఖకు పంపారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ బి.పెంటారావుతోపాటు నలుగురు కానిస్టేబుళ్లను మాతృవిభాగంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ఖాజూరుకు చెందిన నారద నీలాద్రి (39) జనసేన కేంద్ర కార్యాలయంలోకి చొరబడి కార్లు ధ్వంసం చేయడం కలకలం రేపింది. భద్రత సిబ్బందిని నెట్టేసి, డిప్యూటీ సీఎం కాన్వాయ్‌లోని రెండు వాహనాలను ధ్వంసం చేశాడు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న మంగళగిరి పోలీసులు కేసు

### మక్కా యాత్రలో బస్సు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ చేసిన సీఎం రేవంత్



హైదరాబాద్: మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు.

2లో..

### మూడుసార్లు అసలైన గోల్డ్ ఇచ్చి.. నాలుగోసారి నకిలీ బంగారంతో మోసం



2లో

### రూ.5,456 కోట్ల వార్షిక బడ్జెట్‌కు తితిదే ధర్మకర్తల మండలి ఆమోదం



తిరుమల: తిరుపతిలోని వకుళమాత ఆలయంలో గోవింద అక్షరమాల కార్యక్రమాన్ని ప్రారంభించాలని తితిదే నిర్ణయించింది. ఒంటిమిట్టలో 108 అడుగుల ఎత్తయిన జాంబవంతుడి విగ్రహ ఏర్పాటుకు రూ.20.17 కోట్లతో పనులు చేపట్టేందుకు తితిదే ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రూ.5,456 కోట్ల తితిదే వార్షిక బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. వార్షిక బడ్జెట్‌తోపాటు పలు కీలక అంశాలపై బోర్డు చర్చించింది. ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. ఒంటిమిట్ట కోదండరామ కల్యాణానికి వచ్చే భక్తులకు ఉచిత లడ్డూ పంపిణీని బోర్డు ఆమోదించినట్లు ఆయన తెలిపారు. గోవిందరాజస్వామి ఆలయం చుట్టూ సిమెంట్ రహదారి, డ్రెయిన్ల అభివృద్ధికి నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

2లో

### మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

వికారాబాద్ పట్టణం: వికారాబాద్ పట్టణంలోని టౌన్ గంగారం సాయి బాబా కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకుంది. కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, దారూర్ సీఐ కార్యాలయానికి అటాచ్‌గా పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ దివ్య (28) తన నివాసంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఎవరైనా వేధించారా..?అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# సంపాదకీయం

## భారత్ పరిణత ప్రజాస్వామ్యమేనా?

న్యూఢిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో, పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, అమెరికా--భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శనకు తీవ్ర ప్రతిస్పందనలు వెల్లువెత్తాయి. ఆగ్రహం, పరిహాసం, నీతి పాఠాలు… ఆ ఘటన చోటుచేసుకున్న కొద్ది నిమిషాలలోనే సామాజిక మధ్యమాలలో ఈ అసంకల్పిత ప్రతిస్పందనలు వ్యక్తమయ్యాయి. ప్రైమ్ టైమ్ టీవీ షోలలో ఆ నిరసన ప్రదర్శన ఉదంతానికి సంబంధించిన వీడియోను మళ్లీ మళ్లీ చూపారు. యాంకర్ల వ్యాఖ్యలు: కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన 'దారితప్పిన నిరసన', 'నివ్వెరపరిచింది', 'కలవరపరుస్తోంది' ఇంకా, 'దేశ ప్రతిష్ఠను మంటగలిపింది' అని కూడా గట్టిగా అన్నారు.

నిజానిజాలను తరచి చూద్దాం. యువజన కాంగ్రెస్ కార్యకర్తల నిరసనపై విమర్శనాత్మక ప్రతిస్పందనలు పూర్తిగా న్యాయబద్ధమైనవే. ఒక అంతర్జాతీయ సదస్సు సందర్భంగా అటువంటి నిరసన ప్రదర్శన ఒక పేలవమైన రాజకీయ వ్యక్తీకరణ అని నేను భావిస్తున్నాను. ఇంకా సంతకాలు చేయని భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందంతో ఆ అంతర్జాతీయ ఏఐ సదస్సుకు ఎలాంటి సంబంధం లేదు. అయినా కాంగ్రెస్ కారకర్తలు తమ నిరసనకు అంతర్జాతీయ సదస్సు జరుగుతున్న ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నారు. మీరు ఆ నిర్ణయంతో ఏకీభవించవచ్చు లేదా ఏకీభవించకపోవచ్చు. ప్రజాస్వామిక చర్చ కచ్చితంగా అటువంటి అభిప్రాయభేదాలపైనే ఆరంభముతుంది. ప్రతి నిరసన వివేకవంతమయింది కాదు. ప్రతి నినాదం ప్రతి ఒక్కరినీ ఒప్పించలేదు. యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన వలే ప్రతి నిరసన కూడా మీడియా దృష్టిని తమపై కేంద్రీకరింప చేసుకునే లక్ష్యంతోనే నిర్వహించడం కద్దు. మీరు ఒక నిరసన ప్రదర్శనను ఏవగించుకోవచ్చు. అయితే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కుకు చట్టబద్ధత లేకుండా చేయడం అంగీకరించాల్సిన విషయం కాదు. శాంతియుతంగా నిరసన తెలిపిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ కాంగ్రెస్ విభాగం అధ్యక్షుడిని బెయిల్ మంజూరుకు ఆమోదయోగ్యంకాని న్యాయ నిబంధనల కింద అరెస్ట్ చేశారు. 'జాతికి వ్యతిరేకంగా 'కుట్ర' చేశారని కూడా యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై అభియోగాలు మోపారు. ఇది నిరసన ప్రదర్శనలపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నది. ఆసక్తికరమైన విషయమేమిటంటే ఢిల్లీ పోలీసులు గుజరాత్ పోలీసులు పరిపూర్ణత నిచ్చిన నిబంధనలనే అనుసరించి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఎటువంటి బహిరంగ సమావేశాలనైనా అడ్డుకునేందుకై గుజరాత్ పోలీసులు తరచూ నిరంతరాయంగా సెక్షన్ 144ను అమలుపరిచేవారు. పోలీసులు ఆ సెక్షన్‌ను అలా అమలుపరచడం న్యాయ సమ్మతం కాదని, పౌరుల హక్కులపై రాజ్యాంగ విరుద్ధంగా ఆంక్షలు విధించడమేనని గుజరాత్ హైకోర్టు గత ఏడాది ఒక తీర్పులో స్పష్టం చేసింది.

ఒక విధంగా మోదీ--షాల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న గుజరాత్ రాజ్యాధికార నమూనా జాతీయ స్థాయికి చేరుకున్నది. ఇప్పుడు దీనిని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు (బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలు కూడా) అమలుపరుస్తున్నాయి. తమ రాజకీయ ప్రత్యర్థులకు ఇబ్బందులు సృష్టించేందుకు స్థానిక పోలీసులను నిస్సిగ్గుగా ఉపయోగించుకోవడం సాధారణమైపోయింది. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను సహించలేకనే ఇటువంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. ఇది ప్రమాదకరమైన ధోరణి. ప్రజా జీవితంలో ప్రజాస్వామిక అవకాశాలు సన్నగిల్లిపోతున్నాయి. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు వివాదాస్పద అంశాలపై మాట్లాడకుండా పాలకపక్ష సభ్యులు అడ్డకుంటున్నారు. ప్రజాస్వామిక చర్చకు ఇదెలా దోహదం చేస్తుంది? పార్లమెంటులో చట్టాలపై ఎలాంటి చర్చ లేకుండానే వాటిని ఆమోదింప జేసుకోవడంలో పాలకపక్షం ఆరితేరిపోయింది. అధికారంలో ఉన్నవారికి ఇబ్బంది కలిగించే ప్రశ్నలు సంధించేందుకు ప్రధాన స్రవంతి మీడియా సంకోచిస్తోంది. విశ్వవిద్యాలయాలలో ప్రత్యామ్నాయ అభిప్రాయాలను వ్యక్తం చేసేవారిని 'జాతి--వ్యతిరేకులు'గా ముద్ర వేస్తున్నారు. పౌర సమాజం కూడా అధికారంలో ఉన్నవారిని సవాల్ చేసేందుకు సాహసించలేకపోతోంది. తాము నిర్వహిస్తోన్న ఓ కార్యక్రమంలో ప్రసంగించేందుకు నటుడు నసీరుద్దీన్ షాను ముంబై విశ్వవిద్యాలయం ఆహ్వానించింది. తీరా ప్రసంగించాల్సిన రోజు సమీపిస్తుండగా ఎటువంటి వివరణ ఇవ్వకుండానే ఆ ఆహ్వానాన్ని రద్దు చేసింది. మోదీ సర్కార్‌ను విమర్శిస్తుండడమే నసీరుద్దీన్ షా చేసిన అపరాధం! యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు తదితరులు కూడా అధికారంలో ఉన్నవారికి భయపడుతున్నారు. సర్వత్రా భయం రాజ్యమేలుతోంది.

ఇబ్బందికరమైన వాస్తవాలనే కాకుండా తప్పుడు విషయాలనూ అతిగా మాట్లాడేందుకు అనుమతించి రక్షణ కల్పించే వ్యవస్థే ప్రజాస్వామ్యం. మనం ఆమోదించే నిరసన ప్రదర్శనల పట్ల ఎలా వ్యవహరిస్తున్నామన్నది కాకుండా మనకు ఆగ్రహం కలిగించే అసంబద్ధ నిరసనలకు ఎలా ప్రతిస్పందిస్తున్నామన్నదే ప్రజాస్వామిక పరిణతికి గీటురాయి. అయితే పాలకుల ప్రవృత్తి ఇందుకు విరుద్ధంగా ఉంటున్నది. బెయిల్‌కు అవకాశంలేని ఆరోపణలనేవి తీవ్ర నేరాలకు పాల్పడినవారిపై మోపడానికి మాత్రమే ఉద్దేశించినవి. అంతేగానీ శాంతియుతంగా భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వారిని కట్టడి చేసేందుకు వారిపై అటువంటి ఆరోపణలు మోపకూడదు. అటువంటి చర్య అరెస్టయినవారినే కాకుండా ఇంకా చాలా మందిని ప్రభావితం చేస్తుంది. అందులోని సంకేతం సూక్ష్మమైనదేకానీ శక్తిమంతమైనది: నిరసన తెలిపితే భారీ మూల్యం చెల్లించడం అనివార్యమవుతుంది. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను అరాచకంగా భావించకూడదు. అలా భావించడం ప్రజాస్వామ్యానికి మేలు చేయదు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రజా సార్వభౌమాధికారం, జవాబుదారీతనం ప్రాతిపదికన నిర్మితమవుతాయి. చర్చలు వాటిని బలోపేతం చేస్తాయి. మరి అసమ్మతి, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణ శాంతిభద్రతలకు ముప్పుగా పరిగణించడం ప్రజాస్వామ్య పటిష్ఠతకు ఎలా దోహదం చేస్తుంది? స్వేచ్ఛగా సమావేశమయ్యేందుకు, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసేందుకు ప్రజలకు హక్కు ఉండితీరాలి. లోపభూయిష్ఠ నిరసన ప్రదర్శనల వల్ల కాకుండా ప్రజాస్వామిక అవకాశాలు తగ్గిపోవడం వల్లే ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనమవుతాయన్న వాస్తవాన్ని విస్మరించకూడదు.

ఏఐ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శనల వల్ల భారతదేశ గౌరవానికి భంగం కలిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలు ఎప్పుడూ ప్రతీకాత్మకతకు రంగస్థలాలుగా ఉండడం పరిపాటి. ప్రజల నిరసన మౌన ప్రదర్శనలు, నిరాహారదీక్షలు తదితర రూపాల్లో వ్యక్తమవుతుంది. నిరసన ప్రదర్శనలు ఒక తీర్చిదిద్దిన పద్ధతిలో జరగవు. అలాగే అవి ఆహ్లాదకరంగా కూడా ఉండవు. నిరసన కార్యక్రమాల స్వభావమే అలా ఉంటుంది. 2004లో మణిపూర్ మహిళలు ఇంఫాల్‌లో అసోం రైఫిల్స్ ప్రధాన కార్యాలయం ఎదుట నిర్వహించిన నగ్న ప్రదర్శనను గుర్తుచేసుకోండి. ఆ ఘటన దేశ ప్రజలను దిగ్భ్రాంతి పరిచింది. యావద్భారతదేశాన్ని కుదిపివేసింది. మణిపూర్‌లో అణచివేతల క్రూరత్వాన్ని ప్రపంచానికి చాటింది. ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల అర్ధనగ్న ప్రదర్శన జాతీయ అవమానంగా పరిగణించడం సబబేనా? భారత గణతంత్ర రాజ్య గౌరవం సమున్నతమైనది, దృఢమైనది. రాజకీయ నిరసన ప్రదర్శనలు ఆ గౌరవానికి ఎటువంటి హాని కలిగించలేవు. ఇది స్పష్టం. ఇంతకూ జాతీయ అవమానం అంటే ఏమిటి? ఎప్పుడు దేశ ప్రతిష్ఠకు భంగం కలుగుతుంది? రాజకీయ నిరసన ప్రదర్శనల వల్ల అయితే కాదు. వ్యవస్థీకృత వైఫల్యాలే జాతి గౌరవాన్ని కించపరుస్తాయి గానీ, భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసే నిరసన ప్రదర్శనలు కావని సునిశ్చితంగా చెప్పవచ్చు. ప్రభుత్వ యంత్రాంగంలో ఎల్లెడలా అవినీతి ప్రజల జీవితాలను ఎలా ఇబ్బందులపాలు చేస్తుందో మనం చూడడం లేదూ? ఆ అవినీతి దేశానికి ఎలా ప్రతిష్ఠాకరం? రాజ్యాంగ సంస్థలు, వ్యవస్థలు బలహీనపడడం దేశానికి ప్రతిష్ఠాకరమా? వాటికి పూర్తిగా భిన్నమైన ఒక నిరసన ప్రదర్శన దేశ గౌరవాన్ని ఎలా తగ్గించివేస్తుంది? నిరసనకారుల పట్ల అతిగా ప్రతిస్పందించడం ద్వారా వారి నిరసనలకు ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యాన్ని సంతరింపజేస్తాయి. అరెస్టయిన నిరసనకారులు కూడా తమ నిరసనల లక్ష్యం పొందదగిన ప్రాధాన్యం కంటే ఎక్కువగా ప్రజల దృష్టిని ఆకర్షిస్తారు. సమాజం సానుభూతినీ పొందుతారు.

## వేట్లపాలెం పేలుడు ఘటన.. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం: చంద్రబాబు



సామర్లకోట: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ క్షతగాత్రుల్లో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు. విచారణ పూర్తయ్యాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. పేలుడు పదార్థాల వద్ద జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్వాహకులు విఫలమయ్యారన్నారు. ఈ తరహా ఘటనలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధ్యులైన వ్యక్తుల ఆస్తులు కూడా జప్తు చేసి బాధిత కుటుంబాలకు సాయం చేస్తామన్నారు. కొందరు వ్యక్తులు పదేళ్లుగా ఇక్కడ పని చేస్తున్నారని చెప్పారు. అనుమతి లేకుండా బాణసంచా తయారు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మక్కా యాత్రలో బస్సు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ చేసిన సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

## పశ్చిమాసియా ఘర్షణలు.. వెనక్కి తిరిగొచ్చిన ఎయిరిండియా విమానం

దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా భగ్గుమంది. ఇజ్రాయెల్, ఇరాన్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. దీంతో ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ బయలుదేరిన ఎయిరిండియా విమానం వెనక్కి తిరిగివచ్చింది. పశ్చిమాసియాకు వెళ్లే విమాన సర్వీసులు రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. మరో దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కూడా పశ్చిమాసియా దేశాలకు విమానాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమకు ముఖ్యమని పేర్కొంది. నిరంతరం పరిస్థితులు మారుతుండడంతో ప్రయాణికులకు కావాల్సిన సర్దుబాట్లు చేయడానికి తమ సిబ్బంది కృషి చేస్తున్నారని వెల్లడించింది.

పశ్చిమాసియాలో అస్థిరమైన పరిస్థితుల మధ్య ఆయా దేశాలకు వెళ్లే అంతర్జాతీయ విమానాలకు అంతరాయాలు ఎదురయ్యే అవకాశం ఉందని ఢిల్లీ విమానాశ్రయం ప్రయాణికులకు హెచ్చరిక జారీ చేసింది. మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్‌లకు వెళ్లాల్సిన తమ విమానాలను రద్దు చేస్తున్నట్లు అనేక విమానయాన సంస్థలు వెల్లడించాయి. ఈ మేరకు జర్మనీ, రష్యా, ఫ్రాన్స్ ఇతర దేశాలకు

## ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ప్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనపై సిఎం దగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 23కి చేరింది. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సామర్లకోట బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు.. 21 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో మొత్తం 34మంది పనిచేస్తున్నారు. వీరిలో 21మంది మృతి చెందగా 13మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో 9మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

**భారీ విస్ఫోటం**

పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి.

**ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా**

ప్రస్తుతం విజయనగరం జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పేలుడు ఘటనపై ఆరా తీశారు. అక్కడి పరిస్థితులను అధికారులు ఆయనకు వివరించారు. తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఘటనాస్థలికి వెళ్లాలని హోం మంత్రి అనితకు సూచించారు. ఈ మేరకు హోం మంత్రి అనిత అక్కడికి బయల్దేరారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ, కలెక్టర్ సంఘటన స్థలికి చేరుకొని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు.

**మృతులు వీళ్లే..**

మృతుల్లో ఇప్పటి వరకు 11 మంది మృతదేహాలను పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

## వేట్లపాలెంలో పేలుడు.. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

**వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచండి: పవన్ కల్యాణ్**

పేలుడు ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. " ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాను. కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలంలో ఉంటూ పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షించారు. పేలుళ్లకు గల కారణాలపై విచారణ జరుగుతోంది. పరిసర గ్రామాలకు పొగ వ్యాపించిన క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని చెప్పాను. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**మెరుగైన వైద్యం అందించండి: అనిత**

బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా అక్కడ ఉన్న ఆమె.. హుటాహుటీన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఘటనపై ఆరా తీశారు.

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం. మృతులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం -మంత్రి నారా లోకేశ్

**బాధితులకు అండగా ఉంటాం: మంత్రి నారాయణ**

పేలుడు ఘటనపై ఇంఛార్జి మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘటనాస్థలికి వైద్యులను పంపించి తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## వేట్లపాలెం పేలుడు ఘటన.. పరారీలో యజమాని

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయని అందులో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని, పేలుడు ఘటన తర్వాత యజమాని పరారీలో ఉన్నాడని మీడియాకు వివరించారు.

మరోవైపు కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. పొలాల్లో 6 షెడ్లు వేసి బాణసంచా తయారుచేస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పేలుడుకు ముందు కొందరు కార్మికులు భోజనం కోసం బయటకు వెళ్లారు. దీంతో వారు ప్రాణాలు దక్కించుకున్నారు. పేలుడు శబ్దానికి వేట్లపాలెం గ్రామంలో ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి.

## మూడుసార్లు అసలైన గోల్డ్ ఇచ్చి.. నాలుగోసారి నకిలీ బంగారంతో మోసం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ బంగారు బిస్కెట్లు ఇచ్చి అసలు బంగారు నగలను ఎత్తుకెళ్లిన ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో సుమారు కిలో బంగారు నగలను దుండగుడు అపహరించగా.. వాటి విలువ రూ.1.60 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. లక్ష్మీకావ్య అనే మహిళ బంజారాహిల్స్‌లో జ్యువెలరీ దుకాణం నిర్వహిస్తోంది. కొంతకాలం క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా కాచిగూడకు చెందిన శ్రీనాథ్ రాఠీ అలియాస్ అంకిత్ ఆమెకు పరిచయమయ్యాడు. తాను ఓ ప్రముఖ వ్యక్తికి వ్యక్తిగత సహాయకుడిని(పీఏ) అని చెప్పి నమ్మించాడు. తమ వద్ద భారీగా బంగారు బిస్కెట్లు ఉన్నాయని, వాటికి సమానంగా బంగారు నగలు ఇవ్వాలని కోరాడు.

మొదట లక్ష్మీకావ్య అతని మాటలను పట్టించుకోకపోయినా.. పదేపదే సంప్రదించడంతో ఒప్పుకొంది. మూడు సార్లు నిజమైన గోల్డ్ బిస్కెట్లు ఇచ్చి నగలు తీసుకెళ్లడంతో అతడిపై నమ్మకం పెరిగింది. ఈ క్రమంలో ఈ నెల 25న కిలో బంగారు నగలను తీసుకున్న శ్రీనాథ్.. తాను బయటకు వెళ్తున్నానని చెప్పి తన సహాయకుడు కృష్ణ ద్వారా బంగారు బిస్కెట్లు పంపిస్తున్నానని తెలిపాడు. అదే రోజు బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్ వద్ద కృష్ణ బంగారు బిస్కెట్లు అందజేశాడు. బిస్కెట్ల సంఖ్య ఎక్కువగా ఉండటంతో అనుమానం వచ్చిన లక్ష్మీకావ్య వాటిని పరీక్షించగా నకిలీవని తేలింది. శ్రీనాథ్‌కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్‌గా ఉండటంతో మోసపోయినట్లు గ్రహించింది. కృష్ణను ప్రశ్నించగా, నాలుగు రోజుల క్రితమే తనను పనిలో పెట్టుకున్నాడని, సోమాజిగూడలోని ఓ హోటల్‌లో వసతి కల్పించాడని తెలిపాడు. దీంతో బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 01, 2026

## శ్రీసిటీ లో భారీ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు..

**భారతీయ వెలుగు/ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**




శ్రీసిటీ కి మరో భారీ పరిశ్రమ రానుంది. జపాను చెందిన ప్రొటీరియల్ లిమిటెడ్ సంస్థ రూ.700కోట్ల రూపాయలతో ఎలక్ట్రికల్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనుంది. దేశంలోనే తొలిసారి బొగ్గుతో కాకుండా మొత్తం విద్యుత్తు ద్వారా ఎల్లాయ్ రిబ్బన్ను ఉత్పత్తి చేయనుంది. రెండో దశలో మరో రూ.700కోట్లు పెట్టనుంది. ముందుగా 200 మందికి.. తర్వాత 500మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. ఈ ఏడాది చివరిలో కంపెనీ కార్యకలాపాలు ప్రారంభం అవుతాయి.

## ఎఐసిసి శిక్షణ తరగతుల ముగింపు సమావేశం

– మార్చి 2న సీఎం వికారాబాద్ రాక





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:28,**
మార్చి నెల 2వ తేదీన వికారాబాద్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ శిక్షణ తగరతులు అనంతగిరి హరిత రిసార్ట్స్ లో ఏర్పాటుచేసి నందున ముగింపు కార్యక్రమానికి రానున్నరాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కోసం జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం హెలిప్యాడ్ ఏర్పాట్ల ను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ లు సుధీర్, రాజేశ్వరి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఇంటెలిజెంట్ సీఎం సెక్యూరిటీ వింగ్ ఎస్పీ లు, డిఎస్పితో కలిసి ఎస్ ఏ పీ గ్రౌండ్ లో హెలిప్యాడ్ ఏర్పాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సుధీర్, రాజేశ్వరి ఆర్డిఓ వాసు చంద్ర, మున్సిపల్ కమిషనర్ విక్రం నరసింహారెడ్డి, వికారాబాద్ ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ ఫ్యూచర్ స్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జాతీయ విజ్ఞాన దినోత్సవము సందర్భంగా గోకుల్ ప్లాట్ లోని గోల్డెన్ ఫ్యూచర్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జివిఆర్) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లల ప్రదర్శన అద్భుతంగా ఉందని కొనియాడారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గజ్జెల శివ, పాఠశాల ప్రదానోపాధ్యాలు కిరణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట పంచశీల స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట పంచశీల స్కూల్ లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు ,విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పరికరాలను ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రము పాట్ల జిజ్ఞాస కలిగి ఉండాలన్నారు. సర్ సివి రామన్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎఐయంఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా

– డాక్టర్ అశ్విని నవదీప్ నియామకం

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్/హైదరాబాద్, ఫిబ్రవరి :28,**



ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఎఫ్ఎఐయంఎ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ అశ్విని నవదీప్ నియమితు లయ్యారు. మహబూబ్ నగర్ పట్టణ పాల్సబ్ గుట్ట వీధికి చెందిన డాక్టర్ అశ్విని నవదీప్ హనుమకొండ లోని యంజియం ఆసుపత్రి నందు హౌస్ సర్జన్గా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధిగా, మెడిసర్కిల్ వ్యవస్థాపకుడిగా వైద్య విద్యార్థుల సమస్యల సాధనకు, జూనియర్ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా చురుకైన పాత్రను పోషిస్తున్న డాక్టర్ అశ్విని నవదీప్ సేవలను గుర్తించిన ఎఫ్ ఎఐయంఎ జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రం నుంచి డాక్టర్ అశ్విని నవదీప్ కు జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ సభ్యులుగా నియమితులైన డాక్టర్ అశ్విని నవదీప్ మాట్లాడుతూ
కేఎంసీ నుంచి జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా తన నియామకానికి సహకరించిన అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్,జాతీయ ప్రతినిధులైన మనీష్, రోహన్, సందీప్ దాగర్, సాజల్, జైదీప్ కు డాక్టర్ నవదీప్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల తరఫున సమర్థంగా ప్రాతినిధ్యం వహిస్తానన్నారు. ఇదిలా ఉండగా పాలమూరు కు చెందిన యువ వైద్యులు డాక్టర్ అశ్విని నవదీప్ ఎఫ్ఎఐయంఎ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియామకం కావడంపై పలువురు ప్రముఖులు , సహచర వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

# విస్తృత అవకాశాలుగల కోర్సు 'కామర్స్'

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 28:**
నేటి పారిశ్రామిక ప్రపంచంలో సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా 'కామర్స్' విస్తృత అవకాశాలు గల రంగంగా ప్రాధాన్యతను సంతరించుకుందని ఉస్మానియా యూనివర్సిటి కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్, డాక్టర్ కె. క్రిష్ణ చైతన్య అన్నారు. నారాయణగూడ లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం కామర్జియా పేరుతో నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ -2026 ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆధునిక వాణిజ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులు తయారు చేసి, ప్రదర్శించిన వివిధ నమూనాలు, ప్రాజెక్టులను తిలకించి, విద్యార్థులను ఆయా ప్రాజెక్టుల గురించి ప్రశ్నించి, పలు సూచనాలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. కామర్స్ విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక కాలంలో కామర్స్ కోర్సులకు మంచి గుర్తింపు ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదువ లేదు అని తెలిపారు.



కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలేజీ నాణ్యమైన విద్యకు, విద్యార్థుల ప్రగతికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు హాజరు అయి రాబోయే పరీక్షల్లో మెరిట్ సాధించి, ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శశికిరణ్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ లో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, ఉద్యోగ నియామకాల కోసం చాలా బహుళ జాతీయ కంపెనీలు తమ కాలేజీకి రాబోతున్నాయని తెలిపారు.
వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్ ప్రసంగిస్తూ విద్యార్థులు వాణిజ్య రంగంలో వస్తున్న మార్పులను గమనించి,



పరిశ్రమకు సంబంధించిన ఆధునిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారత్ దర్శన్ పేరిట పలు రాష్ట్రాల సాంస్కృతిక, వాణిజ్య ప్రాముఖ్యతను తెలియ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియ చేస్తూ బి. కాం తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన పార్లమెంట్ సమావేశం ప్రదర్శన ఆహూతులను మంత్ర ముగ్ధులను హైచేసింది.
ఈ కార్యక్రమంలో కళాశాల బిఎస్.సి ఇంచార్జి సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం, అడ్మిన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టాల పైన అవగాహన సదస్సు మహేంద్ర పాఠశాలలో

» సీనియర్ సివిల్ జడ్జ్ గంటా కవితా దేవి

**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 28**
జహీరాబాద్ పట్టణ పరిధిలోని మహీంద్రా అండ్ మహీంద్రా పాఠశాలలో జహీరాబాద్ మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో చట్టాల పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా సీనియర్ సివిల్ జడ్జ్ గంట కవిత దేవి హాజరై విద్యార్థులకు పలు అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. తోటి బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. నేటి




సమాజంలో విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్, మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే పాఠశాల ప్రిన్సిపాల్ కు నేరుగా గాని,1098 కి ఫోన్ ద్వారా



గాని తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయ వాది ఇస్మాలప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 28:**
శ్రీ చైతన్య పాఠశాల బర్కత్‌పురా బ్రాంచ్‌లో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా "సైన్స్ ఫెయిర్ -- 2026"ను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంవత్సరపు థీమ్ "బ్రెయిన్ వేవ్ -- థింక్, క్రియేట్, ఇన్నోవేట్" గా నిర్ణయించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ లో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ గ్రూప్ డైరెక్టర్‌గా సేవలందించిన ఎం. సత్యనారాయణ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.
కార్యక్రమానికి ఏజీఎం మొఘుల్ నూర్ మహమ్మద్ అలీ, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి, ప్రైమరీ ఇన్‌చార్జ్ సబిత, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ మాలతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.
విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలను ముఖ్య అతిథి పరిశీలించి అభినందించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రం, పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష సాంకేతికత, పునరుత్పాదక శక్తి వంటి విభిన్న అంశాలపై వినూత్న ప్రదర్శనలు నిర్వహించారు.
ముఖ్య అతిథి ఎం. సత్యనారాయణ తన ప్రసంగంలో



మాట్లాడుతూ.. "విజ్ఞానం దేశ అభివృద్ధికి మూలస్తంభం. విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచించి, పరిశోధనా దృక్పథంతో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. ఏజీఎం మొఘుల్ నూర్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆలోచనా శక్తి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు.
జోనల్ కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పాఠ్యపుస్తక జ్ఞానాన్ని ప్రాయోగికంగా అమలు చేయాలని సూచించారు.
ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన విజేత



విద్యార్థులను ముఖ్య అతిథి ఎం. సత్యనారాయణ మోమెంటోలు అందజేసి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందించి, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ప్రేరణనిచ్చింది.

# ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు..

» మియాపూర్ డివిజన్ లో

**భారతీయ వెలుగు శేరి లింగంపల్లి**
అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ 240 డివిజన్‌లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు (28 ఫిబ్రవరి) ఉదయం 10 గంటలకు ప్రగతినగర్‌లోని రాధా మాధవ్ అపార్ట్మెంట్స్ వద్ద మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు.
సాయంత్రం 4 గంటలకు న్యూప్రశాంత్ నగర్‌లో కూడా మహిళల కోసం వివిధ వినోదాత్మక పోటీలు నిర్వహించబడ్డాయి.
నిర్వహించిన ఆటలు:
మ్యూజికల్ చైర్స్
ప్రొటెక్ట్ యువర్ బెలూన్
ఫిల్లింగ్ ఆఫ్ వాటర్ బాటిల్స్
టగ్ ఆఫ్ వార్ తదితర వినోదాత్మక ఆటలు
ప్రతి పోటీలో మొదటి స్థానం గెలుచుకున్న వారికి




రూ.5,000 వర్త్ బహుమతి ప్రకటించారు.
రెండవ స్థానం గెలుచుకున్న వారికి రూ.3,000 వర్త్ బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.
కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ గిఫ్ట్ కూడా ఇవ్వనున్నట్లు తెలియజేశారు.
బహుమతుల ప్రదానం కార్యక్రమం మార్చి 7 లేదా 8 తేదీల్లో ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో ముఖ్య అతిథుల సమక్షంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.
ఈ కార్యక్రమాల్లో రాధామాధవ్, ప్రగతినగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్ కాలనీల మహిళలు భారీ సంఖ్యలో




పాల్గొన్నారు.
మహిళలు ఈ కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా, స్ట్రెస్ ఫ్రీగా ఉన్నాయని పేర్కొంటూ ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభిలాషించారు.
మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, ఈ ఆటల పోటీల్లో కూడా తమ ప్రతిభను చాటారని నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామ ప్రభు గారు, అట్టేపల్లి కుటుంబ సభ్యులు, ఏఆర్పి టీమ్ మరియు ఆయా కాలనీల మహిళలు పాల్గొన్నారు.

## కూటమి సర్కార్ రాకతో పరిశ్రమల వెల్లువ
## బ్లూజెట్ హెల్త్ కేర్‌కు లోకేశ్ శంకుస్థాపన

రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు. ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.కేంద్రంలో నరేంద్ర మోదీ.. ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా అన్నారు. ఆ సంస్థ ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియట్లు, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 1,750 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏపీకి బ్లూజెట్ సంస్థ రావడం శుభసూచికం. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు కాదు.. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు నడుస్తోంది.

# సామాజిక దృక్పథం కలిగిన వ్యక్తే సమ్మెట...!


» ఇలాంటి వ్యక్తులు నోటికి కోటికో ఒక్కరు...
» నాయకుడు కాదు ...ప్రజా సేవకుడు...
» కల గలుపుకొని పోయే మనస్తత్వం...

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి**
నేడు రాజకీయాలు అంటేనే చీదరించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఎక్కడ చూసినా ఏ డివిజన్లో చూసినా రాజకీయాల మీద రాజకీయ నాయకుల మీద విరక్తి చిందే విధంగా పరిస్థితులు దిగజారిపోతున్నాయి. అవగాహన లేని వ్యక్తులు సైతం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ కి సై అంటున్నారు. బిల్డర్ ల అవతారమెత్తి కొని రూపాయలు పోగేసుకుని నేడు డబ్బు గుమ్మరిస్తే కార్పొరేటర్ అవుతామన్న భ్రమలో బ్రతుకుతు చిందులు వేస్తున్నారు. మరి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసి డబ్బులు పోగు చేసుకుని వాటి ద్వారా రాజకీయాల్లో అడుగులు పెట్టి కార్పొరేటర్ కావాలన్నా తపన మరికొందరికి, నగరంలో రోజురోజుకు విస్తరిస్తుండడం భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం తో నేడు గజం లక్ష రూపాయలు పలుకుతున్న ఈ తరుణంలో ఇంకొందరు 500 గజాల భూమి విక్రయించి వాటి ద్వారా వచ్చే డబ్బును ఖర్చు చేసి కార్పొరేటర్ కావాలన్నా సదుద్దేశం మరికొందరు.. ఇలా చెప్పుకుంటూ పోతూ ఉంటే వచ్చే కార్పొరేషన్ లో ప్రతి డివిజన్లో 10 నుండి 15 మంది అభ్యర్థులు పోటీ చేసే అవకాశాలు మెండుగానే .... స్వతంత్ర అభ్యర్థుల విషయానికొస్తే చెప్పనక్కర్లేదు పార్టీలు పుట్టుకొస్తే అభ్యర్థులకు కొదవలేదు అన్న రీతిలో తయారైంది. ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలియదు కానీ ఇప్పటినుండే ఎక్కడ



చూసినా బ్యానర్లతో గోడపత్రికలలో పోటీ చేసే అభ్యర్థుల కటౌట్లు భారీగాని దర్శనమిస్తున్నాయి. మరికొందరు ఏకంగా స్వచ్ఛంద సంస్థల పేరుతో ప్రచారాలని మొదలుపెట్టారు. కాలనీలలో పచ్చదనం పరిశుభ్రత. ప్రజా చైతన్యం అంటూ మరో అడుగు ముందుకు వేసి కాలనీలలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరు ప్రజాసేవ చేసేది దేవుడు ఎరుగు కానీ 10 రూపాయలు ఖర్చుపెట్టి 100 రూపాయలు సంపాదించాలన్న దురుద్దేశంతోటే నాయకుల అవతారం ఎత్తుతున్నారన్నా ఆరోపణలు వ్యతిరేకతలు మొదలయ్యాయి. నాడు మహాత్మా గాంధీ ప్రతి ఇంటికి ఒక నాయకుడు పుట్టుకు రావాలని ఆనాటి మాటలు చూస్తూ ఉంటే గాంధీ బ్రతికి ఉంటే అలాంటి మాట అనేవాడు కాడేమో అనే సందేహం తలెత్తుతుంది. ఇదిలా ఉంటే ప్రజల శ్రేయస్సు ప్రజల అభిమానం పొందే నాయకులు రోజురోజుకు దూరం అవుతున్నారు. ఎందుకంటే ఇప్పటి రాజకీయాలను చూస్తుంటే ఒకవైపు బాధ మరోవైపు జాలి వేస్తుందని మేధావులు విశ్లేషిస్తున్నారు. ప్రజల సేవ చేసే నాయకుడు లేడా అన్న ఆలోచనలో నివరబోతున్నారు. నేటి రాజకీయాలు కుల్లులు కుతంత్రాల తో మగ్గిపోతుందని భావిస్తున్నారు. అక్కడక్కడ కొంతమంది మంచి రాజకీయ లక్షణాలు ఓర్పు అదేవిధంగా రాజకీయాలు, ప్రజా శ్రేయస్సు, కోరుకునే వ్యక్తులు ఉన్నారు వారు. రాజకీయాలకు వస్తే ప్రజల సమస్యలు బాగోగులు ఒక భరోసా ఇచ్చే నేతల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. నాటి పీజేఆర్ లాంటి నాయకుని కోసం మంచి నాయకత్వం కోసం ప్రజా సమస్యలు పట్టించుకునే నాయకుని కోసం ఎదురుచూస్తున్నారు. అలాంటి కోవకు చెందిన వ్యక్తి మియాపూర్ ప్రగతి ఎంక్లేవ్ కు చెందిన వ్యక్తి సమ్మెట ప్రసాద్, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం. ఆపద ఉంది అన్న అంటే ఆదుకునే గుణం. ఆయన సామాజిక వర్గం తో పాటు అన్ని సామాజిక వర్గాలతో మంచి కల కలుపుకొని ముందుకు పోయే వ్యక్తి , మియాపూర్ డివిజన్ తో పాటు శేరిలింగంపల్లిలో ఈయనకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. సమ్మెట ప్రసాద్ అంటేనే తెలియని వ్యక్తులు అంటూ లేరు. అటు రాజకీయ రంగం లోను వ్యాపారం లోను సమర్థ వంతంగా అందరితో మమేకమై కల గలుపుకొని ముందుకు వెళుతూ. నొప్పింపక తానువ్వక తప్పించుకో తెలుగు వాడే ధన్యుడు సుమతి... ఎవరిని నొప్పించకుండా. ముందుకు సాగే.. వ్యక్తులలో సమ్మెట ప్రసాద్ ఒక్కరు ఇలాంటి వ్యక్తులు రాజకీయాల పట్ల ఆసక్తి చూపితే ప్రజల నుంచి విశేషమైన స్పందన వచ్చే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి.

## కూకట్పల్లి అశోక వన్ మాల్ లో కేఎఫ్సి లో కుళ్ళిన చికెన్... వినియోగదారుడు గొడవ



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని మెట్రో సమీపంలో గల అశోక వన్ మాల్ లో ఉన్న కేవైసీ అవుట్ లెట్ లో వెళ్లిపోయిన చికెన్ వడ్డించారని వినియోగదారుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అశోక 1 మాల్ కు వచ్చిన అందరు కస్టమర్లు కేఎఫ్సి అవుట్లెట్లో చికెన్ ఆర్డర్ చేశారు. వినియోగదారులకు అందజేసిన చికెన్ మాంసం నుండి దుర్వాసన రావడంతో అది కుళ్లిపోయిందని గ్రహించిన వారు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు ఎద విధిగా తీసుకొని కుళ్ళిపోయిన చికెన్ అందజేయడం వల్ల అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.

## రెయిన్బో, ప్రజ్ఞ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు...

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పాపిరెడ్డి నగర్ లోని రెయిన్బో హై స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రజ్ఞా హై స్కూల్ కరస్పాండెంట్ అశోక్ ప్రీతం ల ఆహ్వానం మేరకు మెగా రోబోఫెస్ట్ అండ్ సైన్స్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై ఇతర నాయకులతో కలిసి కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో వారికంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారని అన్నారు. కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి,గడ్డం రాజేశ్వర్ రెడ్డి,డాకురి అక్కిరెడ్డి, శ్రీకాంత్,స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భాలికలు ఆరోగ్యంగా ఉంటేనే భావితరం బాగుంటుంది



» బాలికల ఉన్నత బడిలో ఉచిత వైద్య శిభిరం
» మున్సిపల్ ఛైర్ పర్సన్ గడ్డం అనన్య

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:28,**
భారతదేశం భావితరం అన్నిరంగాల్లో సమృద్ధి సాధించాలంటే పాఠశాలలో బాలికలు ఆరోగ్యంగా ఉంటేనే సాధ్యపడుతుందని మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం అనన్య అన్నారు.




16వ వార్డు లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిభీరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధి కారి రేణుకాదేవి, వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం అనన్య గారు మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సభ్యులకు అభినందనలు తెలిపారు. స్వలాభం లేకుండా పేరు ప్రతిష్టలకు పాకులడకుండా ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. అవసరమైన వారందరూ ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని నా విజ్ఞప్తి.
పేదలకు సేవ చేయాలంటే డబ్బులు కాదు ముందుగా మంచి మనసు ఉండాలి. పేదలకు సేవ చేయాలనే తపన ఉన్న మా నాన్న, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చూసే నేను కూడా చిన్న వయసులోనే రాజకీయాల లోకి రావడం జరిగింది. మీ ఆశీర్వాదంతో 24 సంవత్సరాలకే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యాను. నాన్న గారిని ఆదర్శంగా తీసుకుని నా శక్తి మేరకు నేను కూడా పేదలకు సేవ చేస్తాను. ముఖ్యంగా బాలికలు, మహిళల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలకు ప్రాముఖ్యత ఇస్తాను.
సామాజిక సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి, నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను, నా పరిధిలో సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పదవ తరగతి బాలికలకు ఎగ్జామ్ ప్యాడ్లు, జామెట్రీ బాక్స్, పెన్నులతో పాటుగా పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ లను అందజేశారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా సైన్స్ డే





**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 28:**
నారాయణగూడ జోన్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం భారత సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్ సివి రామన్ గారి 'రామన్ ఎఫెక్ట్'ను స్మరించుకొని ఈ వేడుకను జరుపుకున్నారు. దీనిలో భగాంగా విద్యార్థులు చాలా రకాల 'నమూనా'లను తయారు చేసి ప్రదర్శించారు. పలు రకాల నమూనాలతో చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నారాయణగూడ జోన్ ఏజిఎం మోఘల్ నూర్ మహ్మద్ ఆలీ, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. హిమాయత్నగర్ బ్రాంచి ప్రిన్సిపాల్ శివాణి విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, సుధ, డీన్ రమేష్, సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమి సభ్యత్వాల ద్వారా ప్రజలని జనసేన పార్టీలోకి ఆహ్వానిద్దాం... తెలంగాణలో పార్టీని బలోపేతం చేదాం... ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఉద్యమి సభ్యత్వాల ద్వారా ప్రజలని జనసేన పార్టీలోకి ఆహ్వానిద్దాం...తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పిలుపునిచ్చారు.కెపిహెచ్బి కాలనీ 5 వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్, సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అడక్ కమిటీ సభ్యులు నందగిరి సతీష్,యాడమ రాజేశ్, బొర్రా వెంకట అప్పారావు సైబరాబాద్ కార్పొరేషన్ లోని జనసేన పార్టీ సదక్ కులతో సమావేశం అయ్యారు.
ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సాదకులు పవన్ కళ్యాణ్ ఆశయలను, జనసేన పార్టీ సిదంతలను ప్రజలోకి తీసుకువెళ్ళి క్రియాశీలక ఉద్యమి సభ్యత్వాలు ప్రతి




ఒక్కరితో చేయించాలని, ముఖ్యంగా పేద కుటుంబాలతో ఈ యొక్క సభ్యత్వము కచ్చితంగా చేయించాలని, పార్టీ నుంచి వచ్చే ఇన్సూరెన్స్ భవిష్యత్తులో వారికి ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియచేసి వారిని పార్టీ లోకి



ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కార్పొరేషన్ లోని నియోజకవర్గ నాయకులు, జనసేన పార్టీ సాదక్ లు జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామల దేవి కళాశాలలో.. "అర్థ మంథనం" ఇంటర్ -కాలేజియేట్ క్విజ్



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 28:**
శ్రీమతి ఎ. శ్యామల దేవి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో శనివారం బర్కత్‌పురా లోని కళాశాలలో ఆర్థిక విధానాలు, ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ పరిణామాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో -2026 కేంద్ర బడ్జెట్ పై ఇంటర్ -కాలేజియేట్ క్విజ్ పోటీ అయిన "అర్థ మంథనం"ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వారు కీలకమైన బడ్జెట్ ముఖ్యాంశాలు మరియు జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసనీయమైన అవగాహనను ప్రదర్శించారు.



ఈ క్విజ్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్‌లోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాఘవేంద్రరావు నిర్వహించారు. విశ్లేషణాత్మక ఆలోచన, జట్టుకృషి మరియు సమాచార చర్చను ప్రోత్సహించే ఇంటరాక్టివ్ రౌండ్ల ద్వారా పాల్గొనేవారిని నిమగ్నం చేశారు.
శ్రీమతి బి. లావణ్య కుమారి, ప్రిన్సిపాల్ ఈ చొరవను అభినందించారు. బాధ్యతాయుతమైన పౌరులను రూపొందించడంలో విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు, మరియు పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లతో వారు చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసలు లభించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి. వసుంధర, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ దీపా నాయక్, శిరీష, ఇతర అధ్యాపక సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## కొలువు దీరిన కొత్త కలెక్టర్ - స్వాగతం పలికిన పాత సమస్యలు



### - నూతన కలెక్టర్‌గా దీపక్ తివారి పదవీ బాధ్యతలు స్వీకరణ

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:28,**
వికారాబాద్ జిల్లా కొత్త కలెక్టర్‌గా దీపక్ తివారి శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం



చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఎసి ఎల్ బి సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా, సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా విద్యా, వైద్యం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా, మండలాల వారీగా రివ్యూ చేస్తానని, మీరు చేపట్టే పనులు అభివృద్ధి ఫోటోలు, పూర్తి వివరాల తో నోట్ సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ మంగీ లాల్, ఆర్డిఓ వాసు చంద్ర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, డిఆర్డిఏ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ పరీక్షలో గోడకొండ్ల విద్యార్థిని ఘన విజయం

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష--2026 ఫలితాల్లో చింతపల్లి మండలంలోని గోడకొండ్ల గ్రామానికి చెందిన విద్యార్థిని సాన్వి సాగర్ విశేష ప్రతిభ కనబర్చింది. జాతీయ స్థాయిలో 1393వ ర్యాంక్ సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది. ప్రత్యేకంగా గణితంలో 150కి 150 పూర్తి మార్కులు సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనం. చిన్న వయస్సులోనే కృషి, పట్టుదల, క్రమశిక్షణతో సాధన చేసి ఈ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం శాంతినికేతన్ హై స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్న సాన్వి భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా పాఠశాల



ప్రిన్సిపల్ బోడాసు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాన్విని ప్రత్యేకంగా అభినందించి, ఆమె సాధించిన ఫలితం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు సాన్వి విజయంపై హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం అభినందనీయమనితెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలని ఆశీర్వదించారు. మండల ప్రజలు సాన్వి ప్రతిభపై ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న ప్రతిభావంతుల విద్యార్థులను ప్రభుత్వం మరింత ప్రోత్సహించాలని కోరుతున్నారు. ఆమె విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# సాంబయ్యపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

చొప్పదండి మండలం సాంబయ్యపల్లి గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపిడివో జిపివో ఇతర అధికారులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. పౌర హక్కుల గురించి చర్చించడం జరిగింది.



# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఘనంగా వీడ్కోలు..

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు జిల్లాలోని ఉద్యోగులు,ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.
- పూలమాలలు శాలువాలు వివిధ జ్ఞాపకాలతో కలెక్టర్ గారితో పనిచేసిన కాలాన్ని గుర్తుకు చేసుకున్నారు.
- జిల్లా కలెక్టర్ విద్య వైద్యంలో జిల్లాలో సమూల మార్పులు తీసుకొచ్చారని పలువురు జిల్లా అధికారులు పునరుద్ఘాటించారు.
- విద్య వైద్యం ప్రధానోజెండాగా



**కలెక్టర్ రాహుల్ రాజ్ రెండు సంవత్సరాల కాలం బిజీ బిజీగా గడిచిపోయిందని పలువురు తెలిపారు.**

ప్రజలకు ఉద్యోగులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ మార్గదర్శకులుగా ఏ చిన్న సమస్యనైనా అలవోకగా పరిష్కరించి పలువురి మన్ననలు పొందాడని జిల్లా అధికారులు అన్నారు. పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలతో తనకు విడదీయరాని బంధం



ఏర్పడిందని, ఇక్కడి నుండి వెళ్లడం బాధాకరమైన హృదయంతో వెళ్తున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ ను, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో పూలు చల్లుతూ కలెక్టర్ కార్యాలయం నుంచి మెయిన్ గేటు వరకు తీసుకెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఉద్యోగులు, జిల్లా అధికార యంత్రాంగం అంతా పాల్గొన్నారు.

# మరమ్మతుకు నోచుకోని జమ్మికుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి



- **జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ స్పందించాలని పట్టణవాసులు వేడుకుంటున్నారు**



**జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)**

హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) ప్రమాదాలను పెంచి పోషిస్తుంది.
గత నెల రోజుల క్రితం జమ్మికుంట నుండి హుజురాబాద్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఢీకొనడంతో సుమారుగా 20 మంది ప్రయాణికులు తమ ప్రాణాలను కాపాడుకున్న విషయం విధితమే.
జమ్మికుంట మున్సిపల్ శాఖ కమిషనర్ (అధికారులు) సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా నేటి వరకు మరమ్మతుకు నోచుకోలేదని పట్టణవాసులు మొరపెట్టుకుంటున్నారు.
ఇటీవలనే జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) బాధ్యతలు స్వీకరించడం జరిగింది.
నూతనంగా బాధ్యతల్లో కి వచ్చిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్షణమే స్పందించి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) మరమ్మతు పనులు చేపట్టాలని, ప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సామాజిక కార్యకర్తలు, ఓటర్లు తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.
మున్సిపల్ చైర్మన్ ఏ మేరకు స్పందిస్తారోనని జమ్మికుంట నగరవాసులు, మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు, యువకులు వేచి చూస్తున్నారు.

# ఎమ్మెల్యే ఆదేశంతో నిరుపేద యువతి కుటుంబానికి ఆర్థిక సాయం

**-ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్**

చొప్పదండి పట్టణం ఆరో వార్డు గాంధీ నగర్ లోని జంగ సుప్రియ తండ్రి చిన్నతనంలోనే చనిపోయాడు. నిరుపేద కుటుంబం కావడంతో యువతి వివాహానికి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలు మేరకు అనునిత్యం ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడిచి ఎమ్మెల్యే మాటను



అమలు చేసే వ్యక్తి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ స్థానిక యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# గీతా విద్యాలయంలో ఘనంగా నేషనల్ సైన్స్ డే మరియు ఫుడ్ ఫెస్టివల్

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ నమూనాలు మరియు వివిధ రకాల వంటకాలను తయారు చేసుకొని పాఠశాలకు వచ్చి వాటిని ఏ విధంగా తయారు చేశారో వివరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లింగారావు గారు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల



చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాజకీయ స్వార్థంతో అసంపూర్తిగా సిసి రోడ్లు

- అదుపుతప్పి ప్రమాదాలకు గురౌతున్న వాహన దారులు
- ధట్టమైన దుమ్ముతో ప్రజల అవస్థలు
- జనం కష్టాలు పట్టవా..? సేవా ఫౌండేషన్ - ప్రెసిడెంట్ నరేష్ కుమార్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:28,**
ఎన్నికల్లో గెలుపొందాలని రాజకీయ స్వార్థంతో అభివృద్ధికి తెరలేపి అసంపూర్తిగా సిసి రోడ్ల మధ్యలో పనులు నిలిపివేయడం తో వాహన దారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురౌతున్న సంఘటనలు నిత్యం జరుగు తున్నాయని, శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం "భారతీయ వెలుగు" ప్రతినిధి తో మాట్లాడుతూ వ్యక్తిగత స్వార్థపారులు రాజకీయాల్లో పదవులు చేపట్టేందుకు వీధింటకాల్లో పాత్ర దారులకంటే ఎక్కువ గా నటిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో లాభాలు పొందాలని అభివృద్ధికి ప్రారంభం చేసి పనులు నిదానంగా చేస్తూ ఎన్నికల నిబంధనలను





సాకుగా చూపుతూ పనులను నిలిపివేస్తారని అసంతృప్తి పనుల కరంగంగా రోడ్లపై ధట్టమైన దుమ్ముతో ప్రజల అవస్థలు పడుతున్నారని, జనం కష్టాలు పట్టవా..? సేవా ఫౌండేషన్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్ అధికారం చేపట్టిన నాయకులను, అధికారులను ప్రశ్నించారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు బాగున్న డాంబర్ రోడ్డు ను తవ్వి వదిలేసారని, ఎన్నికల తర్వాత శంకర్పల్లి చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ కు కొద్ది దూరం వరకు రోడ్డు వేసి వదిలేయడంతో వాహనదారు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చీకట్లో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆగ్రహం వ్యక్తం చేశారు. చౌరస్తా వద్ద రోడ్డు భాగం ఎత్తుగా ఉండడం వల్ల వాహనదారులు తమ వాహనాలను పైకి ఎక్కించే టప్పుడు, దిగేటప్పుడు, అదుపుతప్పి కింద పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విపరీతంగా రోడ్డు దుమ్ము లేవడంతో షాప్ లో ఉన్న వాళ్లకు పాదాచారులకు దుమ్ముతో భరించలేని అవస్థలు పడుతూ, అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. కారులో వెళ్లే వారికి కింద చంబర్లకు తాకి వాహన పరికరాలు పాడైపోతుండడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ గమనించే దగ్గ విషయం ఏమిటంటే మంచిగున్న రోడ్డు ను ఎందుకు తవ్వినట్టు, ఒకవేళ రోడ్డు బాగు చేయడానికి అనుకుంటే అసంపూర్తిగా వదిలేయకుండా పూర్తిగా చేయాలి కదా, అని ఆయన ప్రశ్నించారు. కాబట్టి వెంటనే సంబంధించిన శాఖ అధికారులు కమిషనర్, ఎమ్మెల్యే, ఎంపీ స్పందించి అసంపూర్తిగా వదిలేసిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలని నరేష్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఇన్నోవేషన్ ఛాంపియన్ అవార్డు గెలుచుకున్న గురుకుల సైనిక విద్యార్థులు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల క్యాడేట్స్ మినీ శిల్పారామం ఉప్పల్, హైదరాబాద్ లో జరిగిన 5వ రోబోటిక్స్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర స్థాయి పార్టీసీపేషన్ లో ఆర్.సామ్రాట్, బి. హేమచంద్ర పాల్గొని విద్యావేత్తలలో రోబోటిక్స్ ఆవిష్కరణలలో సవాళ్లు అంశంలో ఏడు లెవెల్స్ సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసుకొని "ఇన్నోవేషన్ ఛాంపియన్




అవార్డు" గెలుచుకున్నారు. వీరిని పాఠశాల కర్నల్ రాజాదత్త, ప్రిన్సిపల్ వి.లింగయ్య,ఆర్మీ జేసివో ధర్మరాజు, వైస్ ప్రిన్సిపల్స్ కే.శ్రీనివాస్ మరియు సిహెచ్ ప్రమోద్ రాజులు అభినందించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:28,**
వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మహబూబ్ ఆలంఖాన్ నవాబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, కర్ణాటక అసెంబ్లీ చీఫ్ విప్ సలీం, పరిగి శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, వికారాబాద్



మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మెన్ అర్థ సుధాకర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు. ముందుగా ప్రార్ధనలలో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు తినిపించి ఈరోజు ఉపవాస దీక్షను విరమింపచేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శు భాకాంక్షలు తెలిపిన స్పీకర్ ప్రసాద్ కుమార్ కాంగ్రెస్





పార్టీ సెక్యులర్ పార్టీ, ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపినారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు ప్రశాంగించారు.

# అమలాపురంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు

అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాలలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు, ఏపీ శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సినీ నటుడు తనికెళ్ల భరణి, గరికిపాటి నరసింహరావు, చాగంటి కోటేశ్వరరావు, తదితరులు ముఖ్య అతిథులుగా




హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల ప్రత్యేకతను చాటేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భాషాభిమానులు తరలివచ్చారు.

భారతీయ వెలుగు
ఆదివారం మార్చి 01, 2026

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

- కొలువుల కోసం కొట్లాట.. మహా ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు
- స్థానిక యువతకు అవకాశం ఇవ్వకపోతే ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటాం





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28**

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకే 80% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. శనివారం కొలువుల కోసం కొట్లాట పేరిట హన్మకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా ఉద్యోగాలు మాకే కావాలి అనే బలమైన నినాదంతోనే నాడు కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని, .కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాక, తెలంగాణ యువతకు 95 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే 95% స్థానికత దక్కేలా రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని, తెలంగాణ రాష్ట్రం రావడం వల్లే కాజీపేటకు ఈ కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, ఇక్కడ పరిశ్రమలు రావాలని ముఖ్యంగా మన స్థానికులకు ఉపాధి ఉద్యోగాలు దొరకాలని మనం కోరుకున్నా మన్నారు. కానీ శనివారం ఫ్యాక్టరీ వచ్చినా.. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, నాడు కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం.. దేవాదాయ శాఖకు చెందిన 150 ఎకరాల భూములను హైకోర్టు నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకొని మరీ కోచ్ ఫ్యాక్టరీ కోసం ఇచ్చిందని అన్నారు. కేవలం భూములు ఇవ్వడమే కాదు కోచ్ ఫ్యాక్టరీ సాధన కోసం నాడు బీఆర్ఎస్ ఎంపీలు రైల్వే మంత్రిని కలిసి, పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారని, ఆనాడు దేశంలో కోచ్ ఫ్యాక్టరీల అవసరమే లేదని మనకు సమాధానం చెప్పిన బీజేపీ ప్రభుత్వం.. ఆ తర్వాత అస్సాం, లాతూర్ మహా రాష్ట్రలలో కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసి తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపిందన్నారు. కోచ్ ఫ్యాక్టరీ అడిగితే వ్యాగన్ ఫ్యాక్టరీ పెడతామన్నారని,అసలు ఇప్పుడు ఇక్కడ కడుతున్నది వ్యాగన్ ఫ్యాక్టరీనా? లేక కోచ్ ఫ్యాక్టరీనా? అన్న దానిపై ఇప్పటివరకు కనీసం గెజిట్ నోటిఫికేషన్ కూడా రాలేదని, వెంటనే దీనిపై స్పష్టతనిస్తూ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. మహారాష్ట్రలోని లాతూర్ వ్యాగన్ ఫ్యాక్టరీలో 70 శాతం స్థానికులకే రిజర్వేషన్ ఇచ్చారని, మరి తెలంగాణలో మన కాజీపేట యువతీ యువకులకు ఎందుకు ఆ రిజర్వేషన్ కల్పించడం లేదని,మహారాష్ట్రకు ఒక చట్టం, తెలంగాణకు ఒక చట్టం ఉంటుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు బీజేపీకి 8 మంది, కాంగ్రెస్ కు 8 మంది ఎంపీలను గెలిపిస్తే వాళ్లు తెలంగాణకు చేస్తున్న నిర్వాకం ఇదేనా అని, ఇక్కడ కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎంపీ స్థానికుల ఉద్యోగాల గురించి ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు.

కేంద్ర మంత్రులు వచ్చి ఇక్కడ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేస్తామని అంటున్నారని, భూములు ఇచ్చిన నిర్వాసితులకు, స్థానికులకు లాతూర్ తరహాలో 70 శాతం రిజర్వేషన్ కల్పించకుండా ప్రారంభోత్సవానికి వస్తే..ఎక్కడికక్కడ అడ్డుకుంటామని,బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా నిలదీస్తామన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారు. ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, నాడు కేసీఆర్ ఆటో డ్రైవర్లకు క్వార్టర్లీ టాక్స్ రద్దు చేశారని,5 లక్షల బీమా సౌకర్యం కల్పించారని, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి, ఆటో డ్రైవర్ల డిమాండ్లను నెరవేర్చాలని, వారికి ఆర్థిక సహాయం చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకప్పుడు దేశంలోనే ప్రసిద్ధి గాంచిన కాజీపేట జంక్షన్ ప్రాధాన్యత రోజురోజుకూ తగ్గిపోతోందని, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంకు రైల్వే జోన్ ఇచ్చినట్లుగానే, కాజీపేటను కూడా తక్షణమే రైల్వే జోన్ గా ప్రకటించాలన్నారు.

బడే భాయ్.. ఛోటే భాయ్ అంటూ మాట్లాడే రేవంత్ రెడ్డి.. కాజీపేట జంక్షన్ ను రైల్వే జోన్ గా ఎందుకు చేయించడం లేదని,

స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి అడగడం లేదని, కాంగ్రెస్ ఎంపీలు బీజేపీని ఎందుకు ప్రశ్నించడం లేదని, తాను చేసిన అవినీతిని కేంద్రం బయటపెడుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి మౌనంగా ఉంటున్నారా.. అన్నారు. కాజీపేటలో స్థానికుల ఉద్యోగాల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని,ఈ అంశంపై రాజ్యసభలోనూ బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామన్నారు. ఈ కార్యమానికి బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, పెద్ది సుదర్శన్ రెడ్డి,ఆరూరి రమేష్,శంకర్ నాయక్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, సదానందం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సత్కారం

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 28**



ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులను తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్, చైర్‌పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సీనియర్ జర్నలిస్టు, నూతన అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఐక్యంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ సమన్వయంతో పనిచేసి మీడియా ప్రతిష్ఠను పెంచాలని సూచించారు.క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాకేష్ గైకౌడ్, ఆర్. సాకూర్, హర్ష ఆస్థాన, ఆంజనేయులు, జె .సైదులు మరియు ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర స్కూల్‌లో ఘనంగా 'సైన్ ఫేర్'

- విద్యార్థుల సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రశంసలు
- భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించిన సందెల విజయ్ కుమార్





**భారతీయ వెలుగు కాజీపేట, ఫిబ్రవరి 28**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీలోని అక్షర స్కూల్‌లో శనివారం నిర్వహించిన 'సైన్ ఫేర్' కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రతిబింబించే అనేక సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రతి విద్యార్థి తన ప్రాజెక్ట్ గురించి ధైర్యంగా వివరించగా, సమాజ సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించేలా రూపొందించిన పరికరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిన్నారులు చేసిన ఆవిష్కరణలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి. ప్రాజెక్టులను పరిశీలించిన సందెల విజయ్ కుమార్ మాట్లాడుతూ.. సైన్స్ డే సందర్భంగా భారత దేశ గర్వకారణమైన మహా శాస్త్రవేత్త సివి రామన్ ని స్మరించుకోవడం మనందరికీ గౌరవకరమన్నారు. ఆయన కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' ప్రపంచ విజ్ఞాన రంగంలో భారతదేశానికి అపారమైన ఖ్యాతిని తెచ్చిపెట్టిందని తెలిపారు. విజ్ఞానంపై అపారమైన ఆసక్తి, నిరంతర కృషి, పట్టుదలతో సాధించిన ఆయన విజయం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. చిన్న ప్రశ్నతో ప్రారంభమైన పరిశోధన కూడా ప్రపంచాన్ని మార్చగలదని ఆయన జీవిత గాథ మనకు చెబుతుందని వివరించారు. ఈ సైన్స్ డే సందర్భంగా ప్రతి విద్యార్థి లోనూ ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీసి, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలి. ఈ చిన్నారుల్లో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత దేశానికి వెలుగునిచ్చే శక్తి. ఇవాళ ఈ వేదికపై తమ ప్రతిభను చూపిస్తున్న పిల్లలు రేపటి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, నాయకులు అవుతారు. కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయమే లక్ష్యం" అని ప్రోత్సహించారు.విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి మరియు ఉపాధ్యాయులను అభినందించారు. పిల్లల్లో ఆలోచనా శక్తిని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, ఇమ్మడి బాబు, గంగుల రాజిరెడ్డి, అశోక్, దేవర రమేష్, జార్జ్, మేక రాజు, కుమారస్వామి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## శ్యామల దేవి కళాశాలలో.."అర్థ మంథనం" ఇంటర్ -కాలేజియేట్ క్విజ్

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 28**





ఎ. శ్యామల దేవి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో శనివారం బర్కత్‌పురా లోని కళాశాలలో ఆర్థిక విధానాలు, ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ పరిణామాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో -2026 కేంద్ర బడ్జెట్ పై ఇంటర్ -కాలేజియేట్ క్విజ్ పోటీ అయిన "అర్థ మంథనం"ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వారు కీలకమైన బడ్జెట్ ముఖ్యాంశాలు, జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసనీయమైన అవగాహనను ప్రదర్శించారు. ఈ క్విజ్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్‌లోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాఘవేంద్రరావు నిర్వహించారు. విశ్లేషణాత్మక ఆలోచన, జట్టుకృషి మరియు సమాచార చర్చను ప్రోత్సహించే ఇంటరాక్టివ్ రౌండ్ల ద్వారా పాల్గొనేవారిని నిమగ్నం చేశారు. బి. లావణ్య కుమారి, ప్రిన్సిపాల్ ఈ చొరవను అభినందించారు. బాధ్యతాయుతమైన పౌరులను రూపొందించడంలో విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లతో వారు చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసలు లభించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి. వసుంధర, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ దీపా నాయక్, శిరీష, ఇతర అధ్యాపక సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## విస్తృత అవకాశాలుగల కోర్సు 'కామర్స్'

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 28**





నేటి పారిశ్రామిక ప్రపంచంలో సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా 'కామర్స్' విస్తృత అవకాశాలు గల రంగంగా ప్రాధాన్యతను సంతరించుకుందని ఉస్మానియా యూనివర్సిటి కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్, డాక్టర్ కె. క్రిష్ణ చైతన్య అన్నారు. నారాయణగూడ లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం కామర్జియా పేరుతో నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ -2026 ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆధునిక వాణిజ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులు తయారు చేసి, ప్రదర్శించిన వివిధ నమూనాలు, ప్రాజెక్టులను తిలకించి, విద్యార్థులను ఆయా ప్రాజెక్టుల గురించి ప్రశ్నించి, పలు సూచనాలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. కామర్స్ విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక కాలంలో కామర్స్ కోర్సులకు మంచి గుర్తింపు ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదువ లేదు అని తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తమ కాలేజీ నాణ్యమైన విద్యకు, విద్యార్థుల ప్రగతికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు హాజరు అయి రాబోయే పరీక్షల్లో మెరిట్ సాధించి, ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శశికిరణ్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ లో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, ఉద్యోగ నియామకాల కోసం చాలా బహుళ జాతీయ కంపెనీలు తమ కాలేజీకి రాబోతున్నాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్ ప్రసంగిస్తూ విద్యార్థులు వాణిజ్య రంగంలో వస్తున్న మార్పులను గమనించి, పరిశ్రమకు సంబంధించిన ఆధునిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారత్ దర్శన్ పేరిట పలు రాష్ట్రాల సాంస్కృతిక, వాణిజ్య ప్రాముఖ్యతను తెలియ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియ చేస్తూ బి. కాం తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన పార్లమెంట్ సమావేశం ప్రదర్శన ఆహుతులను మంత్ర ముగ్ధులను హైచేసింది.

ఈ కార్యక్రమంలో కళాశాల బిఎస్.సి ఇంచార్జి సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం, అడ్మిన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానంతోనే మానవ వికాసం



**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 28**

విజ్ఞానంతోనే మానవ వికాసం సాధ్యమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ఐసిఎంఆర్ మాజీ డైరెక్టర్, శాస్త్రవేత్త డాక్టర్ మహేతబ్ ఎస్. బాంజీ అన్నారు. శనివారం నారాయణగూడ లోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలో భౌతిక, జీవ శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విజ్ఞాన దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధితో పోషకాహార భద్రత కీలకమని అన్నారు. మహిళలను శాస్త్ర, సాంకేతిక రంగంలో శక్తివంతం చేయడం ద్వారా ప్రజారోగ్యం, జాతీయ పురోగతి బలోపేతం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ న్యూఢిల్లీ ప్రొఫెసర్ దీపక్ కుమార్, ఆక్సిజెంటా ఫార్మా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎ.వీరారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, డాక్టర్ జె.అచ్యుతదేవి, సెక్రెటరీ ప్రొఫెసర్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ పి.నందాదేవి, డాక్టర్ ఎ. రజని, డాక్టర్ వి.జీవనజ్యోతి, డాక్టర్ టి. వంశీమోహన, స్వేతా శ్రీవాస్తవ, బి.శ్రీలత, డాక్టర్ ఎ.సిహెచ్ ప్రద్యూత, తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస త్రాగునీటి శుద్ధికరణ పథక కమిటీల మహాసభలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28**







ఫాతిమా నగర్‌లోని బాలవికాస పి.డి.టి.సి కేంద్రంలో నిర్వహించిన బాలవికాస త్రాగునీటి శుద్ధికరణ పథక కమిటీల మహాసభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన త్రాగునీటి అందుబాటును పెంచడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు త్రాగునీటి శుద్ధికరణ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను కాపాడేందుకు కమిటీలు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. "నీరు జీవనానికి అత్యవసరమని, నీరు అందరినీ ఏకం చేస్తుందని" పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా సమస్యల పరిష్కారానికి సహకారం అందించేందుకు తాము ప్రయత్నిస్తామని చెప్పారు.

బాలవికాస్ సంస్థతో కలిసి పనిచేస్తే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా మారతాయని ఎంపీ అభిప్రాయపడ్డారు. తన జిల్లాలో బాలవికాస్ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చేరుకోలేని అంతర్గత గ్రామాలకు బాలవికాస్ ప్రాజెక్టులు విస్తరించాలని ఆకాంక్షించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను కుటుంబంలా భావించాలని, సమాజం ప్రాజెక్టులను స్వంతంగా స్వీకరించినప్పుడే అవి విజయవంతమవుతాయని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలకు మద్దతు అందిస్తున్న బాలవికాస్ సంస్థను ఎంపీ అభినందించారు. ఒక మహిళ ఎంపీగా కేంద్ర ప్రభుత్వానికి వితంతువులు ఒంటరి మహిళల రక్షణ పునరావసం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశానని, దీనికి సంబంధించిన ప్రతిపాదన రాష్ట్రపతి ఆమోదానికి పంపబడిందని తెలిపారు. ఈ దిశగా బాలవికాస్ సంస్థ నిరంతరం కొత్త ఉత్సాహంతో పనిచేస్తున్నందుకు ప్రశంసించారు. ప్రజల అభ్యున్నతికి సంబంధించిన ఏ అంశమైనా తాను 100 శాతం మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలవికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరి రెడ్డి, బాలవికాస్ పథకాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తును నుండి యువతను కాపాడుకుందాం

- వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం
- గంజాయి రహిత నగరంగా మారుద్దాం
- గంజాయిను విక్రయించే కీలక వ్యక్తులను పట్టుకొండి
- అక్రమ ఇసుక రవాణాకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించండి
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28**
దేశ భవిష్యత్తుయిన యువత గంజాయి మత్తు బానిసలు కాకుండా గంజాయి విక్రయించే మూలాలపై దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని శనివారం కాకతీయ మెడికల్ కళాశాలో ఎర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పనితీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని,చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొంకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, అక్రమ ఇసుక రవాణాపై స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని, అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, శుభంనాగ్‌తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గోన్నారు.

# శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28**
చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అర్చకులు



పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య







**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28**
ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో బీసీ కాలనీలో ప్రాథమిక పాఠశాల కంపౌండ్ వాల్ నిర్మాణానికి, ఎస్సీ కాలనీలో వివో మహిళా భవనం నిర్మాణ పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యావాతావరణం కల్పించడం, మహిళలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ఈ నిర్మాణాల ప్రధాన లక్ష్యమని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పారం గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక -వెంకట్, ఉప సర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు గొల్లపల్లి వెంకటరాజ్యం, గోనెల రాజన్న, మాజీ ఎంపిటిసిలు కందుకూరి ప్రసాద్ పెద్ద శ్రీనివాస్, మహేందర్ రెడ్డి,
కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కంకణాల పద్మా రెడ్డికి నివాళు లర్పించిన సందెల విజయకుమార్





**భారతీయ వెలుగు కాజీపేట, ఫిబ్రవరి 28**
కాజీపేట మండలం 47వ డివిజన్ బాబుజి నగర్ కు చెందిన కంకణాల అజయ్ భాస్కర్ తల్లి కంకణాల పద్మ రెడ్డి అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, గంగుల రాజిరెడ్డి, అశోక్, వీరబాబు, సంజీవ, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ రాకెట్ ప్రయోగం వరంగల్ కు గర్వకారణం









## » వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 28**
భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచింగ్ ప్రోగ్రాం నిర్వహించడం వరంగల్ కు గర్వకారణమని, జిల్లాకు ఎంతో ఖ్యాతిని తీసుకొచ్చిందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఖగోళ శాస్త్రం, అంతరిక్ష ఆవిష్కరణలు, ఏటిడిఆర్ఎల్ రూపొందించిన రుద్రమ రాకెట్ ప్రయోగం తదితర అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సంవత్సరపు థీమ్ విజ్ఞాన శాస్త్రంలో మహిళలు – భారత్‌లో ఉత్ప్రేరక నిర్మాణం" కావడం ఆనందదాయకమని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచ్ కార్యక్రమం నిర్వహించడం వరంగల్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నట్లు, అదే విధంగా వరంగల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతోందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ ముందంజలో ఉందని, ఇందులో విద్యార్థుల భవిష్యత్తు దాగి ఉందన్నారు. విద్యార్థులు ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాల్లో పాల్గొని తమ ఆసక్తులు, లక్ష్యాలను గుర్తించి కష్టపడి చదివి ముందుకు సాగాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. రాకెట్ లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శశాంక్ ను అభినందిస్తూ, విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా, విజ్ఞానం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. మార్చి 10 లేదా 11 తేదీల్లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ పునరుద్ధరణపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, సుమారు రూ.10--12 కోట్ల వ్యయంతో ఆధునీకరణ చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి రెండు రోజుల పాటు జిల్లాలోనే ఉండి ఆసుపత్రులు, సైన్స్ సెంటర్, విద్యాసంస్థల అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానం చేరువ చేసే కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని, భవిష్యత్ భారతదేశాన్ని నిర్మించేది విద్యార్థులేనని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నీట్ వరంగల్ డైరెక్టర్, ప్రొఫెసర్లు మొదటి రోజు నుంచే పూర్తి మద్దతు అందిస్తున్నారని తెలిపారు. అందరి దూరదృష్టి, సమన్వయంతోనే ఈ 10 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగామని అన్నారు.
స్పేస్ ఎడ్యుకేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించిన ఏటిడిఆర్ఎల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచన, ఆధారాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకునే సంస్కృతిని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మన యువత నక్షత్రాలను కేవలం వీక్షించడానికే కాకుండా, వాటిని చేరుకునే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏటిడిఆర్ఎల్ వ్యవస్థాపకుడు, మోడల్ రాకెట్ 'రుద్రమ' రూపకర్త శశాంక్ భూపతి మాట్లాడుతూ.. రాకెట్ ప్రయోగ విజన్‌కు అందించిన ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం సైన్స్ డే కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్ అంతరిక్ష ఎకోసిస్టమ్ నిర్మాణానికి దారితీసే దిశగా ప్రారంభమైన ఉద్యమమని పేర్కొన్నారు. వచ్చే 50–100 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నామని, ఈ రోజు చేసే ప్రతి చిన్న ప్రయత్నం ఒక గొప్ప ఆలోచనకు విత్తనమవుతుందని తెలిపారు. "మనమూ చేయగలం" అనే నమ్మకాన్ని వరంగల్ నగరం నిరూపించిందన్నారు. మన వనరులు, సామర్థ్యాలు దేశాభివృద్ధికి దోహదపడాలని, జాతీయ జీడీపీ వృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన సమయం ఇదేనన్నారు. ప్రస్తుతం ప్రపంచ అంతరిక్ష రంగం సుమారు ఒక ట్రిలియన్ డాలర్ల ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చెందుతోందని, గ్లోబల్ స్పేస్ ఎకానమీలో భారతదేశం వాటా సుమారు 4 శాతంగా ఉందని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో అది 8 నుండి 15 శాతం వరకు పెరగాలనే లక్ష్యంతో కృషి చేయాలన్నారు.
ప్రాచీన సాంకేతిక పరిజ్ఞానాల డిజైన్ పరిశోధన ప్రయోగశాల (ఏ టి డి ఆర్ ఎల్) ప్రయాణం 2022లో ప్రారంభమైందని తెలిపారు. చారిత్రక ప్రాముఖ్యత గల కాకతీయుల రాజధాని వరంగల్ నుంచి ఈ ప్రయాణం ప్రారంభించడం గర్వకారణమన్నారు. కాకతీయుల శిల్పకళలోని జ్యామితీయ సూత్రాల నుంచి ప్రేరణ పొంది స్పేస్ ఆర్కిటెక్చర్ డిజైన్లు రూపొందిస్తున్నామని వివరించారు. ఒకే వ్యయంతో ఏడు ఉపగ్రహాలను పంపగల విధంగా రూపకల్పన చేస్తున్నామని, వరంగల్‌ను భవిష్యత్తులో స్పేస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. విజ్ఞానం, సంస్కృతి, సాంకేతికత కలిసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం ఉపగ్రహ ప్రోటోటైప్ అభివృద్ధి దశలో ఉందని, 2027లో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆ రాకెట్‌కు "రుద్రమా వి 2" అనే పేరు నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు, సామాజికవేత్త ఇవి శ్రీనివాసరావు, ఏటిడిఆర్ఎల్ బృందం,ఈ కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు, సామాజికవేత్త ఇవి శ్రీనివాసరావు, ఏటిడిఆర్ఎల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు. నగరవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎల్‌ఓసి కాపీని అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**భారతీయ వెలుగు బ్యూరో, ఫిబ్రవరి 28**
రఘునాథపల్లి మండలం కొమ్మాల గ్రామానికి చెందిన బొల్లపల్లి చంద్ర మౌళికి 5లక్షల రూపాయల విలువల ఎల్‌ఓసీని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హైదరాబాద్ లో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వెంటనే స్పందించి అత్యవసర చికిత్స కోసం రూ. 5 లక్షల రూపాయలను ముఖ్య మంత్రి సహాయ నిధి ఎల్ ఓ సి ద్వారా అందించిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల అత్యవసర చికిత్సకు ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత: మేయర్ కోలగాని శ్రీనివాస్



**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 28** హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లిలోని మేయర్ క్యాంప్ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత ప్లాస్టిక్ సంచులను నిషేధిద్దాం పర్యవరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను మేయర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని అలాగే ప్లాస్టిక్ సంచులను వాడకుండా బట్ట సంచులను వాడాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులను నిర్మూలించడంలో మేయర్ ముఖ్య పాత్ర పోషించాలని విన్నవించడం జరిగింది అని దానికి సానుకూలంగా స్పందించిన మేయర్ తనవంతు కర్తవ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ లో ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిర్మూలించడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ ని శాల్వ మెమొంటోతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ సంస్థ సభ్యులు డాక్టర్ గుండా శ్రీనివాస్ టి.తిరుపతి ఎం. శేఖర్ , ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేదం ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 28** స్థానిక రాంనగరంలోని వేదం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిద సైన్స్ నమూనాలను ప్రదర్శనలో పెట్టి వాటిగురించి చాలా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నవసమాజంలో సైన్స్ ప్రాముఖ్యత , ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ యొక్క ప్రాముఖ్యత గురించి చాలా చక్కగా వివరించారు.
ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు డా. బొమ్మ శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలొ పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## వేములవాడలో ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ** వేములవాడ పట్టణంలో లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సభ్యులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సింగర్ శ్రీను మాట్లాడుతూ అమెరికాలో 1819లో జన్మించిన విలియం సింగర్ 1845లో కుట్టు యంత్రాన్ని రూపొందించి ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితమిచ్చినట్లు తెలిపారు. టైలరింగ్ వృత్తిపై ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని, ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ ఈ వేడుకలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వాసం భూమేశ్వర్, క్యాషియర్ పాషా, ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ, పచారా కార్యదర్శి సతీష్, యూనియన్ సభ్యులు గణేష్, భాగ్యశ్రీ, మానస తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఏఈఓకు ఘన వీడ్కోలు



**భారతీయ వెలుగు ప్రతినిధి, వేములవాడ** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సహాయ కార్యనిర్వహణాధికారిగా సేవలందించిన బ్రహ్మన్నగారి శ్రీనివాస్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా భీమేశ్వర సదన్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ స్పెషల్ యూనిట్, మినిస్టీరియల్, నాలుగవ తరగతి సిబ్బంది యూనియన్ సభ్యులు, వేద పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం తరఫున శ్రీనివాస్‌కు స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం, చిత్రపటం అందజేశారు. అర్చకులు ఆశీర్వచనాలు అందించగా, ఉద్యోగులు శాలువాతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. అలాగే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో పర్యవేక్షకులుగా సేవలందించిన కాంచనపల్లి నటరాజ్ పదవీ విరమణను కూడా సభలో ప్రస్తావిస్తూ అభినందించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరంకు ముఖ్యఅతిథిగా చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు

**మహేశ్వరం, ఫిబ్రవరి 28/ భారతీయ వెలుగు ప్రతినిధి.**






ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చీగిరింటి పారిజాత నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో పాటు మహిళలకు క్యాన్సర్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, టూ-డి ఈకో, కంటి మరియు పంటి సంబంధిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ప్రజలు ఈ శిబిరాన్ని విస్తృతంగా వినియోగించుకుని తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించించుకున్నారు.
ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, నాయకులు బంగారి అశోక్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ కోఆర్డినేటర్ వెంకటేష్ గౌడ్, నర్సింగ్, గడ్డం మాధవ రెడ్డి, నాగరాజు కాలనీ అధ్యక్షుడు సాయి బాబు, వైద్య శిబిరం నిర్వాహకులు శ్రీలత రాణి, సేవా సంస్థ అధ్యక్షులు సుధారాణి, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ ..







**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 28..** వీణవంక మండలం పరిధిలో ఇటీవల వివిధ గ్రామాలకు చెందిన పలువురు ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వ సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించబడింది. బాధిత కుటుంబాలు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా, రాష్ట్ర ప్రభుత్వం వారి అభ్యర్థనలను పరిశీలించి మంజూరు చేసింది.
మంత్రి పొన్నం ప్రభాకర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మొత్తం 12 గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ. 9,52,500 విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్భంగా ఓడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు అత్యవసర సమయంలో అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వైద్య ఖర్చులు పెరుగుతున్న ఈ కాలంలో ఇలాంటి సహాయం కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచులు అప్పల తిరుమల-శంకర్, అందె శ్రీమతి-కుమార్, మాజీ సర్పంచులు పంజాల సతీష్, పానుగంటి మధుకర్, మ్యాక వీరయ్య, ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్, కామిడి శ్రీపతి రెడ్డి, సునీల్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, అలె మధుసూదన్, గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్, తోకల సంపత్ రెడ్డి, అవాల రామకృష్ణ తదితరులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు.
లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు మరియు ఓడితల ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్య సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు పెద్ద ఊరటనిచ్చిందని భావోద్వేగంగా పేర్కొన్నారు.
సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా అవసరమైన వారికి తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మరింత మంది లబ్ధి పొందే అవకాశం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో ప్రమాదాలకు అడ్డుకట్ట

**- సురక్షిత ప్రయాణానికి మార్గం**
**- ప్రాణం విలువైనది... రోడ్డు భద్రత నియమాలు పాటించండి**
**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 28:** రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో "అరైవ్ అలైవ్" రెండో విడత కార్యక్రమంలో భాగంగా వాహనదారులు మరియు ప్రజల్లో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పెంచేందుకు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసుల సహకారంతో గోదావరిఖనిలోని సింగరేణి విటిసి కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల్లో ముఖ్యంగా యువత మరియు డ్రైవర్లలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం పోలీసుల బాధ్యత అని,అయితే శాశ్వత మార్పు రావాలంటే ప్రతి వాహనదారుడు తన మనసులోనే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలనే సంకల్పం చేసుకోవాలని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకుని జాగ్రత్తగా వాహనం నడిపితే సుమారు 80 శాతం వరకు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. తాగి వాహనం నడపడం చిన్న తప్పు కాదని, అది తమ కుటుంబానికే కాక ఇతర కుటుంబాలకు కూడా అపార నష్టం కలిగించవచ్చని హెచ్చరించారు. ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదని, ప్రాణం ఉంటేనే అన్నీ సాధ్యమని అన్నారు. రహదారి భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదంలో తప్పు ఎవరిదన్నది కంటే, దాని వల్ల రెండు కుటుంబాలు ఇబ్బందులు పడతాయని గుర్తుంచుకోవాలని సూచించారు. సమాజ అవగాహనతో అందరూ కలిసి రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు సహోద్యోగులకు రహదారి భద్రతపై చైతన్యం కల్పించాలని, సోషల్ మీడియా లేదా వ్యక్తిగత సంభాషణల ద్వారా ఈ సందేశాన్ని విస్తరించాలని కోరారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, రోడ్ సేఫ్టీ పెద్దపల్లి జోన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ రమేష్‌బాబు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ మనోహర్, ట్రాఫిక్ ఎస్ఐ హరీష్ శేఖర్, విటిసి ప్రిన్సిపల్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఎం.ఈ.ఓ గా విడపు శ్రీనివాస్..పదవి బాధ్యతలు.

**- హుజురాబాద్ మండల నూతన విద్యాధికారిగావిడపు శ్రీనివాస్ నియామకం.**
**- ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో.**
**- బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు, బీసీ నాయకులు ఘన సన్మానం....**



**భారతీయ వెలుగు ప్రతినిధి ప్రతినిధి, ఫిబ్రవరి 28,** హుజురాబాద్ ఎంఈఓ గా ఇంతకాలం పనిచేసిన భూపతి శ్రీనివాస్ స్థానంలో మండల విద్యాధికారిగా సిరసపల్లి గెజిటెడ్ హెచ్ఎంగా పని చేస్తున్న విడపు శ్రీనివాస్ నియమితులయ్యారు. బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంఈఓ ను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు విడపు రాజు, సంగెం సత్యనారాయణ, బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్ప కాయల సాగర్, పద్మశాలి ప్రాంతా పద్మశాలి సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సబ్బని రాజేందర్, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మార్త రవీందర్, (కేఆర్) మంద బిక్షపతి, కుడికాల ప్రభాకర్, తాటి పాముల తిరుపతి, బీసీ ఆజాది ఫెడరేషన్ హుజురాబాద్ మండల అధ్యక్షులు నడిగోటి రమేశ్, ఉపాధ్యక్షులు కొలిపాక క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి మామునూరి ప్రవీణ్ తో పాటు పెద్ద సంఖ్యలో బిసి నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలు...





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 28..** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. శనివారం తేదీ 28-02-2026 నాడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి శాస్త్రీయ ఆలోచనలకు ప్రాధాన్యతనిచ్చారు.
నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం వంటి విభాగాలకు సంబంధించిన అనేక ప్రయోగాలను స్వయంగా చేసి చూపించారు. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, పరిశోధనా తపన ఈ ప్రదర్శనలో స్పష్టంగా కనిపించింది. చిన్న చిన్న మోడల్స్ నుంచి ఉపయోగకరమైన శాస్త్రీయ నమూనాల వరకు వివిధ ప్రాజెక్టులను తయారు చేసి అందరినీ ఆకట్టుకున్నారు.
ఈ సందర్భంగా భారత దేశ గర్వకారణమైన మహా శాస్త్రవేత్త సి.వి. రామన్ జీవిత విశేషాలు, ఆయన చేసిన పరిశోధనలు, రామన్ ప్రభావం వంటి అంశాలపై విద్యార్థులు ప్రసంగాలు చేశారు. శాస్త్ర విజ్ఞానానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, శాస్త్రీయ దృక్పథం అవసరాన్ని వివరించారు. సైన్స్ మన దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమో ఉదాహరణలతో వివరిస్తూ ఆకట్టుకున్నారు.
విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలనే మహత్తర లక్ష్యంతో సరస్వతీ శిశు మందిరాలు దేశవ్యాప్తంగా విద్యను అందిస్తున్నాయి. చదువుతోపాటు సాంప్రదాయ విలువలు, సంస్కారాలు, దేశభక్తి భావం కూడా ఇక్కడ బోధించబడుతున్నాయి. చిన్ననాటి నుండే విజ్ఞాన పిపాసను పెంచి, భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలు, పరిశోధకులు, ఆవిష్కర్తలుగా ఎదగాలని పాఠశాల లక్ష్యంగా పెట్టుకుంది.ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, కొత్త ఆలోచనలకు దారితీస్తాయి. ప్రశ్నించే స్వభావం, పరిశీలనా శక్తి, సమస్య పరిష్కరణ నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా చేస్తాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానంపై మరింత ఆసక్తి పెరిగింది.
ఈ కార్యక్రమంలో తేళ్ల రాజమౌళి, ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్యులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల ప్రాంగణం మొత్తం శాస్త్రీయ ఉత్సాహంతో కళకళలాడింది.
మొత్తంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు విద్యార్థులకు ప్రేరణనిచ్చే విధంగా, జ్ఞాన వృద్ధికి దోహదపడేలా అత్యంత విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 01, 2026

# శ్రీ చైతన్య కరీంనగర్ సీబీఎస్ఈ స్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్పో..






**భారతీయ వెలుగు కరీంనగర్**
కరీంనగర్‌లోని శ్రీ చైతన్య సీబీఎస్ఈ ఉ ఐపీఎల్ ఐసీ పాఠశాలలో సైన్స్ ఎక్స్పో కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ మున్సిపల్ మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరై విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థు లు భవిష్య తరాలకు ఉపయోగపడే ప్రదర్శన చేసి తక్కువ సమయంలో ఈ దేశానికి ఉపయోగపడాలని తెలియజేసి అభినందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ యూజీసీ కన్వీనర్ ప్రొఫెసర్ సూరేపల్లె సుజాత గారు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన అనంతరం విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ ప్రాజెక్టులు, నమూనాలు మరియు పరిశోధనా ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు, ఆరోగ్య శాస్త్రం, వ్యవసాయ అభివృద్ధి వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.

ముఖ్య అతిది 15వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి జ్యోతి విష్ణు తమ ప్రసంగాలలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలు మరియు పరిశోధనా వైఖరి పెంపొందించడం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.

పాఠశాల ప్రిన్సిపాల్ రాజకుమార్ ఆచార్య గారు మాట్లాడుతూ, విద్యార్థులకు సాంకేతిక మరియు శాస్త్రీయ రంగాల్లో ప్రాయోగిక అనుభవం కల్పించడం విద్యా వ్యవస్థలో ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనలు అందించారని ప్రశంసించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరిగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఏజీఎం రాజు గారు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ ఏజిఎం (ఆపరేషన్) సదాశివ రెడ్డి గారు ఏవో హరికిషన్ రెడ్డి గారు హాజరై విద్యార్థుల యొక్క సైన్స్ ప్రాజెక్ట్ సందర్శించి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య కరీంనగర్ జోన్ లో ఉన్నటువంటి చింతకుంట బ్రాంచ్ లో దాదాపు 500 పైగా సైన్స్ ఎక్స్పో ప్రదర్శనలు చేశారు. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగిస్తూ రానున్న రోజుల్లో ఈ దేశానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందించడం కోసం మా పాఠశాల విద్యార్థులు ఎల్లవేళలా కృషి చేస్తారని తెలియజేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభా ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపల్ నీలిమ వైస్ ప్రిన్సిపల్ బొంకూరి గోవర్ధన్ ఐపీఎల్ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి సి బ్యాచ్ ఇన్చార్జ్ జీవర్ధన్ రెడ్డి ప్రైమరీ ఇంచార్జ్ రాధా ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సుప్రియ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పి ఈ టి లు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం కప్ స్టేట్ లెవెల్ టోర్నీలో ఆర్చరీలో జిల్లాకు గోల్డ్ మెడల్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 28:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీలు ఖమ్మం జిల్లా లో సర్దార్ పటేల్ స్టేడియంలో ఘనంగా ప్రారంభం అయ్యినవి. ఇందులో భాగంగా ఆర్చరీ పోటీల్లో పెద్దపల్లి జిల్లా నుండీ రాచమడుగు హన్సిక రావు మంచి ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయి లో బంగారు పతకం సాధించింది. బంగారు పతకం సాధించిన హన్సిక రావుని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి మన జిల్లాకు బంగారు పతకం అందించినందుకు మన ప్రత్యేకంగా అభినందించారు మీకు క్రీలపట్ల ఇలాంటి అవసరం ఉన్న నా దృష్టికి తీసుకొస్తే మీకు ఎలాంటి సహాయం చేస్తుందికైనా నేను ముందుంటానని కలెక్టర్ కోఎస్వీ హర్ష అన్నారు కోచ్ కొమరోలు శ్రీనివాసులు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉమ్మడి జిల్లా ఆర్చరీ సెక్రటరీ, కోచ్ కొమురోజు శ్రీనివాసును పెద్దపెల్లి జిల్లా డివైస్ ఓ సురేష్, తెలంగాణ పేట వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, పెద్దపల్లి జిల్లా పేట ప్రెసిడెంట్ సురేష్, మరియు సెక్రెటరీ రమేష్,అధికారులు,జిల్లా క్రీడ అధికారులు అభినందించారు.

# ఎండాకాలం కోడెలకు చలువ పందిర్లు

**– గోశాలలో ప్రత్యేక చర్యలు**
**– సూపరింటెంట్ విజయకుమార్**



**భారతీయ వెలుగు ప్రతినిధి, వేములవాడ**
ఎండాకాలం తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కోడెల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు గోశాల సూపరిండెంట్ విజయ్ కుమార్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి సూచనల మేరకు గోశాలలో సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండాకాలం దృష్ట్యా కోడెలకు వెదురు తడకలతో చలువ పందిర్లు ఏర్పాటు చేసి వేడి నుంచి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ఇటీవల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో కోడెలు ఉక్కపోతకు గురై ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారుల సూచనల మేరకు గోశాలలో కోడెలు, ఆవులకు తగినంత తాగునీరు, నీడ సౌకర్యం కల్పించడంతో పాటు పచ్చి గడ్డి, పోషకాహారం అందిస్తున్నామని వివరించారు. వేడి తీవ్రత తగ్గే వరకు కోడెల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, కోడెలపై ఎప్పటికప్పుడు నీళ్లు చల్లేందుకు షవర్లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోశాల ఇంచార్జ్ జూనియర్ అసిస్టెంట్ గొట్టం రవి, రికార్డ్ అసిస్టెంట్ మ్యాకల వెంకటేష్ ఉన్నారు.

# శ్రీ చైతన్య కరీంనగర్ సీబీఎస్ఈ స్కూల్లో ఘనంగా సైన్స్ ఎక్స్పో..





**భారతీయ వెలుగు కరీంనగర్**
కరీంనగర్‌లోని శ్రీ చైతన్య సీబీఎస్ఈ ఉ ఐపీఎల్ ఐసీ పాఠశాలలో సైన్స్ ఎక్స్పో కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ మున్సిపల్ మేయర్ కొలగాని శ్రీనివాస్ హాజరై విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థు లు భవిష్య తరాలకు ఉపయోగపడే ప్రదర్శన చేసి తక్కువ సమయంలో ఈ దేశానికి ఉపయోగపడాలని తెలియజేసి అభినందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాతవాహన యూనివర్సిటీ యూజీసీ కన్వీనర్ ప్రొఫెసర్ సూరేపల్లె సుజాత గారు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన అనంతరం విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ ప్రాజెక్టులు, నమూనాలు మరియు పరిశోధనా ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు, ఆరోగ్య శాస్త్రం, వ్యవసాయ అభివృద్ధి వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.

ముఖ్య అతిది 15వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి జ్యోతి విష్ణు తమ ప్రసంగాలలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలు మరియు పరిశోధనా వైఖరి పెంపొందించడం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.

పాఠశాల ప్రిన్సిపాల్ రాజకుమార్ ఆచార్య గారు మాట్లాడుతూ, విద్యార్థులకు సాంకేతిక మరియు శాస్త్రీయ రంగాల్లో ప్రాయోగిక అనుభవం కల్పించడం విద్యా వ్యవస్థలో ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనలు అందించారని ప్రశంసించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరిగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఏజీఎం రాజు గారు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్ ఏజిఎం (ఆపరేషన్) సదాశివ రెడ్డి గారు ఏవో హరికిషన్ రెడ్డి గారు హాజరై విద్యార్థుల యొక్క సైన్స్ ప్రాజెక్ట్ సందర్శించి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య కరీంనగర్ జోన్ లో ఉన్నటువంటి చింతకుంట బ్రాంచ్ లో దాదాపు 500 పైగా సైన్స్ ఎక్స్పో ప్రదర్శనలు చేశారు. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగిస్తూ రానున్న రోజుల్లో ఈ దేశానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందించడం కోసం మా పాఠశాల విద్యార్థులు ఎల్లవేళలా కృషి చేస్తారని తెలియజేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభా ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపల్ నీలిమ వైస్ ప్రిన్సిపల్ బొంకూరి గోవర్ధన్ ఐపీఎల్ ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి సి బ్యాచ్ ఇన్చార్జ్ జీవర్ధన్ రెడ్డి ప్రైమరీ ఇంచార్జ్ రాధా ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సుప్రియ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పి ఈ టి లు మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 50వ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తా..

**– కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు.**



**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 28**
కరీంనగర్ నగరపాలక సంస్థలో 50వ డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చి, ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. చెత్త సేకరణ నిమిత్తం 50 డివిజన్ కు నూతన నూతన ట్రాక్టర్ కేటాయించిన సందర్భంగా శనివారం రోజున ఆ వాహనాన్ని బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించి మాట్లాడారు. డివిజన్లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ కేటాయించిన కరీంనగర్ నగరకు పాలక సంస్థ మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరిగేలా చేస్తామన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలను ఆయన ఈ సందర్భంగా కోరారు. రోడ్లపైన చెత్తాచెదారాన్ని వేయవద్దని, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి చెత్తను అందజేయాలని సూచించారు. డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరికీ సహాయ సహకారాలతో, సూచనలతో డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నిరంతర కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# పారిశుధ్య కార్మికులతో మున్సిపల్ చైర్మన్ సమావేశం

**– "మున్సిపల్ అనేది నా కుటుంబం"**
**– చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్).**



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 28..**
జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) భావోద్వేగపూర్వకంగా మాట్లాడుతూ, "మున్సిపల్ అనేది నా కుటుంబం. నేను కూడా మున్సిపల్ కార్మిక కుటుంబం నుంచే వచ్చిన వాడిని. మీ బాధలు, మీ కష్టాలు నాకు బాగా తెలుసు" అని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికులు పట్టణ అభివృద్ధికి వెన్నెముకలాంటివారని, వారు ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమించి జమ్మికుంట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని కొనియాడారు. ప్రజల ఆరోగ్యం, పట్టణ శుభ్రత, పర్యావరణ పరిరక్షణలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

"మీరు నన్ను చైర్మన్‌గా కాకుండా మీ కొడుకులా, అన్నలా, తమ్ముడిలా భావించండి. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి చెప్పండి. మీ సంక్షేమం కోసం ఎల్లప్పుడూ నేను అందుబాటులో ఉంటాను" అని హామీ ఇచ్చారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పారిశుధ్య కార్మికులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు అభినందనలు తెలిపారు. అదే సమయంలో ఆరోగ్యం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రపరిచే పనుల సమయంలో గ్లౌజులు, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని, వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించుకోవాలని సూచించారు. "మీ ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం బాగుంటుంది, పట్టణం బాగుంటుంది" అని స్పష్టం చేశారు.

నూతన కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, ప్రజల సహకారం తీసుకుంటూ శుభ్రత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని కోరారు. స్వచ్ఛమైన జమ్మికుంట లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో నూతన కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికులు కూడా తమ సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. చైర్మన్ స్పందనతో పారిశుధ్య సిబ్బందిలో ఉత్సాహం నెలకొంది.

మొత్తంగా ఈ సమావేశం మున్సిపల్ కుటుంబ భావనను మరింత బలపరిచేలా, పారిశుధ్య కార్మికుల్లో నమ్మకం పెంపొందించేలా, జమ్మికుంట పట్టణ శుభ్రతకు కొత్త దిశను నిర్దేశించేలా జరిగింది.

# అంగన్వాడీ సెంటర్ లో శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 28:**



రామగుండం కార్పొరేషన్ పరిధి 41వ డివిజన్లో రామగుండం ప్రాజెక్టు సిడిపిఓ అలేఖ్య, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో సీమంతం, అన్నప్రాసన ,అక్షరాభ్యాసం, ఈసీసీఈడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ అలేఖ్య, సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ "అంగన్వాడి సెంటర్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల అంగన్వాడి సెంటర్ లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి దోహదపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అలాగే కడుపుతో ఉన్నవారు అంగన్వాడి సెంటర్ కి వచ్చి సెంటర్లో భోజనం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఎక్కువగా అంగన్వాడి సెంటర్ కి రావడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఒక మంచి వాతావరణంలో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లను ఈ సందర్భంగా వారికి అభినందనలు చెబుతూ మరింత మంది విద్యార్థులు చేరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి కావాల్సిన ఏ అవసరమైన నా దృష్టికి తీసుకువస్తే కౌన్సిల్లో మాట్లాడి సాంక్షన్ చేయించే బాధ్యత నాదేనని సూర్య తెలిపారు. ఒక మంచి వాతావరణంలో శ్రీమంతం అన్నప్రాసన అక్షరాభ్యాసం జరగడం చాలా సంతోషంగా ఉందని మున్ముందు మరిన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జమున, శిరీష, ప్రతం ఎన్జీవో నుండి లిటిల్, మార్కపురి ప్రసన్న లక్ష్మీ, అంగన్వాడి టీచర్లు ఎస్.జయసుధ, కే.అరుణ, కే.భాగ్యలక్ష్మి, కే.మల్లేశ్వరి, ఎస్. స్వరూప, తల్లులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమెరికా ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ ఇంజనీర్స్ లో ప్రతిభ చాటిన ఇల్లందకుంట విద్యార్థులు..




**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 28**
అమెరికా ఇండియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ ఇంజనీర్స్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట విద్యార్థులు మోషన్ డిటెక్టర్ అనేటువంటి పరికరాన్ని తయారుచేసి హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో చెల్పూర్ లో నిర్వహించిన ఫ్యూచర్ ఇంజనీర్స్ కాంపిటీషన్లో టి. సూర్య తేజ, 8 వ తరగతి, మరియు పి. శివరాం, 8 వ తరగతి ప్రదర్శించినటువంటి మోషన్ డిటెక్టర్ ఆక్టివిటీ ద్వితీయ స్థానాన్ని సాధించింది.

మండల విద్యాధికారి హుజురాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్పూర్ ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా కప్పు బహుకరించడం జరిగినది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మీన్ నజ్మీమ్ మాట్లాడుతూ మా విద్యార్థులు హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో ద్వితీయ స్థానాన్ని పొందడం చాలా సంతోషంగా ఉందని రానున్నటువంటి రోజుల్లో అమెరికా ఇండియన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అనేకమైనటువంటి కార్యక్రమాలు చేసి విద్యార్థులను ఇలాగే ప్రోత్సహిస్తామని గెలుపొందినటువంటి విద్యార్థులను అభినందించడం జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్ రామకృష్ణ, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి పాల్గొన్నారు

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం మార్చి 01, 2026

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**– బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి**



**భారతీయ వెలుగు హుజురాబాద్:** రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటి వరకూ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఎన్నికల కోడ్ ముగిసి 25 రోజులు దాటుతున్నా.. క్యాబినెట్ సమావేశంలోనూ ఆ ప్రస్తావన లేదని తెలిపారు. "రైతుల కన్నీళ్లతో పునాదులు నిర్మించుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించినట్లు చరిత్రలో లేదన్నారు. ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఎకరానికి రూ.15,000 రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని ఆరోపించారు. రైతులకు సకాలంలో రైతుబంధు ఇవ్వడానికి నిధులు లేవంటున్న రేవంత్ రెడ్డికి.. మూసీ సుందరీకరణకు, ఫోర్త్ సిటీ పేరుతో భూసేకరణకు రూ.వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి?" అని ప్రశ్నించారు. ఇకనైనా రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా యూరియా కొనుగోలుకు యాప్ లింకు పెట్టడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యాప్ తో సంబంధం లేకుండా రైతులు నేరుగా యూరియా కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ సంగెం ఐలయ్య నాయకులు దయాకర్ రెడ్డి తదితరులున్నారు.

# సమాజ శ్రేయస్సు కోసం పనిచేసేది పోలీసులే..:

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- సమాజ రక్షణలో సుదీర్ఘ సేవలందించిన పోలీస్ అధికారులకు ఘన సత్కారం



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 28:** తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు ఇకనుంచి వారి కుటుంబాల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్సై నక్క శామ్యూల్ పాల్ సీసీఎస్ మంచిర్యాల, ఎస్సై నూనే శ్రీనివాస్, మందమర్రి ఏఎస్ఐ హెచ్.వెంకటేష్ బాబు గోదావరిఖని వన్ టౌన్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎండి అలీముద్దీన్, సిఏఆర్ రామగుండం, హెడ్ కానిస్టేబుల్ ఎం.విజేందర్రెడ్డి జూలపల్లిని పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతోపాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమంకన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతోపాటు కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు శేఖర్, మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతోపాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వైద్యులపై దాడులు హేయనీయ చర్యలు -- డాక్టర్ తిరుపతి

- గాంధీ చౌరస్తాలో ఐఎంఏ నిరసన కార్యక్రమం



**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట, ఫిబ్రవరి 28:** ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వైద్యులపై దాడులు చేయడం, ఆసుపత్రి సామాగ్రిని ధ్వంసం చేయడం హేయనీయమైన చర్య అని హుజురాబాద్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ తిరుపతి తీవ్రంగా ఖండించారు. హైదరాబాదులోని రెండు ఆసుపత్రుల్లో రోగి మృతి చెందిన ఘటనల్లో వైద్యులనే కారణమని ఆరోపిస్తూ కొందరు బంధువులు ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేయడంతో పాటు ఆసుపత్రి ఆస్తులను ధ్వంసం చేసిన నేపథ్యంలో, దీనికి నిరసనగా కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో హుజురాబాద్ ఐఎంఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, ప్రతి వైద్యుడు తన శక్తి వంచన లేకుండా రోగుల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేస్తారని అన్నారు. చికిత్స జరుగుతున్న సమయంలో అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని సందర్భాల్లో రోగి ప్రాణాలు కాపాడలేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అలాంటి సందర్భాల్లో వైద్యులే తీవ్రంగా మనోవేదనకు గురవుతారని, అయితే ఆవేశంతో ఆసుపత్రులపై దాడులు చేయడం, సిబ్బందిని బెదిరించడం సరైన చర్య కాదని స్పష్టం చేశారు.

వైద్యం అనేది సవాళ్లతో కూడిన సేవామార్గమని, ప్రతి మరణాన్ని వైద్యుల నిర్లక్ష్యంగా ముద్ర వేయడం తగదని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు వైద్య వృత్తిపై భయం, ఆందోళనలను కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి దాడులపై కఠిన చర్యలు తీసుకొని వైద్యుల భద్రతను కాపాడాలని కోరారు.

వైద్యులపై దాడులు ఆగకపోతే అత్యవసర వైద్య సేవలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజలు సహనం పాటించి చట్టపరమైన మార్గాల్లోనే తమ అభ్యంతరాలను వ్యక్తం చేయాలని సూచించారు.

ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రాణి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దేవేందర్ రెడ్డి,

# వికసిత్ భారత్ లక్ష్యసాధనలో యువత పాత్ర అత్యంత కీలకం

**– కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్**





**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 28**
శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల (స్వయంప్రతిపత్తి) కరీంనగర్ , కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన "50 సంవత్సరాల అత్యవసర పరిస్థితి–నేర్చుకోవలసిన పాఠాలు" అంశంపై వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ
భారతదేశ బృహత్తర సంకల్పమైన వికసిత్ భారత్ 2047 ద్వారా భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చెందడంలో యువత అత్యంత కీలక పాత్ర వహిస్తుందనిఉద్ఘాటించారు. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని ,అతి త్వరలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని దీనికి పాలకులు, ఉత్పత్తిదారులు, పారిశ్రామికవేత్తలు ,యువత ,ప్రజలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉపన్యాస పోటీలు విద్యార్థులలోని భావ ప్రకటన, భాషా నైపుణ్యం, ప్రతిభను వెలికి తీస్తాయని తెలిపారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ
విద్యార్థి నైపుణ్యమే వికసిత్ భారత్ లక్ష్యమని దానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక యువతను కలిగి ఉన్న దేశమని ఇది దేశాభివృద్ధికి ఒక వరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి 250 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నట్లు
కళాశాలలో విజేతలైన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో ,అక్కడ గెలిచినవారు జాతీయస్థాయిలో పార్లమెంటులో ప్రసంగిస్తారు.
ఎన్.వై కే జిల్లా యూత్ అధికారి వెంకట రాంబాబు మాట్లాడుతూ
అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భారతదేశ ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా బహుమతిని అందుకొని కళాశాల కీర్తి ప్రతిష్టలు ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ ఎం సత్య ప్రకాష్, సోమ నరసయ్య, డాక్టర్ జి పురుషోత్తం, డాక్టర్ విజయ్ కుమార్, సంతోష్ కుమార్ వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నితిన్ పాఠక్ ,టి. రాజయ్య , టిజిసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి,వికసిత్ భారత్ నోడల్ జిల్లా అధికారి ఎలిజబెత్ రాణి, పరీక్షల నియంత్రణాధికారి టి. శ్రీనివాస్ ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ హర్ జ్యోత్ కౌర్,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ మల్లారం శ్రీనివాసరెడ్డి ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాంపల్లి అర్జున్ , డాక్టర్ పడాల తిరుపతి , గుర్రం రాజేందర్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# టైలర్స్ డే వేడుకలు ఘనంగా

– గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్...






**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 28**
జమ్మికుంట పట్టణ టైలర్స్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు గాంధీ చౌరస్తాలో నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కేక్ కట్ చేసి టైలర్స్కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, టైలర్స్ సమాజంలో ఒక కీలక వృత్తిని నిర్వహిస్తూ ప్రతి కుటుంబానికి సేవలందిస్తున్నారని ప్రశంసించారు. చిన్న పిల్లల స్కూల్ యూనిఫార్ముల నుంచి పెళ్లిళ్ల పట్టు వస్త్రాల వరకు ప్రతి సందర్భంలో టైలర్స్ సేవలు అవసరమవుతాయని తెలిపారు. వారి కృషి, నైపుణ్యం, క్రమశిక్షణ సమాజానికి ఆదర్శమని కొనియాడారు.
పట్టణ అభివృద్ధిలో ప్రతి వృత్తి వర్గం సమాన భాగస్వామ్యమని, ముఖ్యంగా స్వయం ఉపాధితో జీవనం సాగించే టైలర్స్ను ప్రోత్సహించడం మున్సిపాలిటీ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. టైలర్స్ సంక్షేమానికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. యువత కూడా కుట్టు వృత్తి వంటి నైపుణ్యాధారిత రంగాలలో ముందుకు రావాలని సూచించారు.
వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ మాట్లాడుతూ, టైలర్స్ సమాజం ఐక్యతతో ముందుకు సాగుతూ తమ హక్కులు, అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పట్టణ ప్రజలు స్థానిక టైలర్స్ను ప్రోత్సహించాలని కోరారు.
టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కనుమ శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ ఆహ్వానం స్వీకరించి కార్యక్రమానికి విచ్చేసిన చైర్మన్, వైస్ చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వర్, మల్లికార్జున్, శ్రీహరి, సజ్జు తదితరులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, టైలర్స్ వృత్తికి గౌరవం పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు.
కార్యక్రమంలో టైలర్స్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఐక్యతను ప్రదర్శించారు. పరస్పర అభినందనలు, శుభాకాంక్షలతో వేడుకలు సంతోషభరితంగా కొనసాగాయి. అనంతరం అసోసియేషన్ నాయకులు చైర్మన్ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.
మొత్తంగా టైలర్స్ డే వేడుకలు జమ్మికుంట పట్టణంలో వృత్తి గౌరవాన్ని చాటి చెప్పే విధంగా, ఐక్యతను బలపరిచేలా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

# హనుమాన్ జంక్షన్లో ఆంజనేయస్వామి గద, శంకు--చక్ర నామాల ఏర్పాటు

**– మున్సిపల్ చైర్మన్ హామీ...**



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 28..**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి హనుమాన్ జంక్షన్ను ఆధ్యాత్మిక భక్తి చిహ్నాలతో సుందరంగా తీర్చిదిద్దుతామని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్ కుమార్ (దిలీప్) హామీ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఇల్లందకుంట కు అభిముఖంగా ఉన్న హనుమాన్ జంక్షన్ను ప్రత్యేక ఆకర్షణగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.
శనివారం కొత్తపల్లిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కొత్తపల్లి లో పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయం ముందున్న హనుమాన్ జంక్షన్ అభివృద్ధిపై చైర్మన్ స్పందించారు. ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ జావేద్ మరియు పలువురు కౌన్సిలర్ల విజ్ఞప్తి మేరకు జంక్షన్ వద్ద ఆంజనేయస్వామి గదతో పాటు శంకు, చక్ర నామాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.
ఈ సందర్భంగా చైర్మన్ దిలీప్ మాట్లాడుతూ, భక్తులకు ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగించే విధంగా జంక్షన్ను తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు, పరిసర ప్రాంతాలను శుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచే చర్యలు చేపడతామని తెలిపారు.
శ్రీ భక్తాంజనేయ స్వామి దర్శనానికి విచ్చేసిన చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావేద్, కౌన్సిలర్లు పోలినేని అజయ్ రావు, బత్తుల లక్ష్మణ్, గుర్రం కావ్య పరుశురాం, పోలినేని శిల్ప వేణు రావులను ఆలయ అర్చకులు చంద్రరావు ఆశీర్వదించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల రవీందర్ స్వామివారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు, భక్తులు పాల్గొని హనుమాన్ జంక్షన్ అభివృద్ధి కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పటిష్టం చేసే దిశగా ఈ నిర్ణయం కీలకంగా

# రైతు గిట్టు బాటు ధర పై ప్రత్యేక చట్టం తీసుకు రావాలి.

**– రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు.**




**భారతీయ వెలుగు –కరీంనగర్:**
గ్రామస్తుల చే ఘన సన్మానం.కేంద్ర ప్రభుత్వం వీబీజీ రాంజీ గ్రామీణ ఉపాధి హామీ హామీ పథకాన్ని వ్యవసాయ రంగం తో అనుసంధానం చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర పై రైతుల భాగస్వామ్యంతో ప్రత్యేక రైతు చట్టం తీసుకు రావాలని ఈనెల 23 న డిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి మహా ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. రాజ్యాంగ సవరణ ద్వారాఆర్థికంగా వెనుక బడిన అగ్ర కుల పేదలకు విద్యా ఉద్యోగ రంగాల్లో కేంద్రం కల్పించిన 10 శాతం రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయుటకు, ఓసి లోని పేదల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని వర్గాల పేదలకు ఆర్థిక స్థితి గతులు ఆధారంగా సమన్యాయం జరగాలని అన్నారు.
ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాల పేదలకు రిజర్వేషన్ల ఫలాలు అందించాలని రామారావు డిమాండ్ చేశారు.శని వారం మానకొండూర్ మండల పరిధిలోని వన్నారం గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ను వన్నారం గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామ సభలో గ్రామ పంచాయతి పాలక మండలి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. డిల్లి లో ఈనెల 23న జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన జాతీయ స్థాయి మహా ధర్నాకు నేతృత్వం వహించి ఓసి లోని పేదల తో పాటు అన్ని వర్గాల పేదలకు సమన్యాయం జరగాలని రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన ఇదే గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ను పలువురు గ్రామస్తులు అభినందించి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి సంపత్, బాకారాపు రాముల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయించే రైతు భాగస్వామ్యం ఉండే రైతు చట్టం తేవాలని రైతులకు భీమా వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని కోరుతూ మహా ధర్నా లో డిమాండ్ చేసి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పోలాడి రామారావు వెల్లడించారు. అన్ని వర్గాల పేదలకు ఆర్థిక స్థితి గతుల ఆధారంగా అన్ని రంగాల్లో సమన్యాయం జరగాలని కోరుకుంటున్నట్లు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమం లో వన్నారం గ్రామ సర్పంచ్ తాల్లపల్లి సంపత్, ఉప సర్పంచ్ బాకారపు రాములు, మాజీ ఎంపీటీసీ గంగుల రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చలుగంటి ఓదెలు పలువురు వార్డు సభ్యులు బనుక వేణు, మద్దెల తిరుపతి, హరి కృష్ణ, తాళ్ళ పల్లి తిరుపతి రజిత, బుద్దుల పర్షరాములు సీనియర్ నాయకులు బాకారపు రమేష్, తాల్లపల్లి కొమురయ్య, జంగిలి రాకేష్, పోలాడి యాదగిరి రావు, పోలాడి జగన్మోహన్ రావు, తాళ్ళ పల్లి అంజయ్య,పోలాడి ప్రభాకర్ రావు, జంగిలి ఓదెలు, రవి, చిగురు రాజు,ప్రవీణ్, ఐలయ్య గ్రామ పంచాయతి ఉద్యోగులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హుజూరాబాద్ గడ్డపై బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అవడం ఖాయం...ప్రణవ్..

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజూరాబాద్ ఫిబ్రవరి 28**

**- మతి భ్రమించి,వ్యక్తిగత ఇమేజ్ కోసం అత్యుత్సాహంతో దేవతల సాక్షిగా కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయం.**
**- మతం పేరుతో కరీంనగర్ సీపీనీ దూషించింది నిజం కాదా?**
**- ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ సామెతకు ఉదాహరణ కౌశిక్ రెడ్డి..**
**- ఎన్నికల ముందు చెప్పాం,చెప్పిన ప్రకారం హుజూరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేశాం..**
**- కౌశిక్ రెడ్డిపై ఉన్న కేసులన్నంటినీ సిఐడితో విచారణ చేయించాలి.**
**- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివాదాలకు దూరంగా,అభివృద్ధికి దగ్గరగా నిధులు మంజూరు.**




కొన్ని రోజులుగా కౌశిక్ రెడ్డి వివిధ చానెల్ లో ఇచ్చిన ఇంటర్వ్యూలు చూస్తుంటే అతనికి మతి స్థిమితం పూర్తిగా కోల్పోయినట్టు మెదడు మోకాలిలోకి వచ్చి,వ్యక్తిగత ఇమేజ్ కోసం అధికారులను దూషించడం,ఆపై తన మాటే నెగ్గాలి అన్నట్టుగా ప్రవర్తిస్తున్నాడని కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల్లో ఒక్కటి కూడా నిజం లేదని,అవన్నీ బోగస్ ముచ్చట్లనీ అన్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 98 మంది లబ్ధిదారులకు 36 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను 5 మండలాల పరిధిలోని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాట్లాడితే కేసులు పెడుతున్నారని అనే కౌశిక్ రెడ్డి తన కేసుల విషయంలో ప్రజల కోసం కొట్లాడితేనో,ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటేనో కేసులు పెట్టలేదని,వ్యాపారస్తులను,ఇక్కడున్న ఇసుక క్వారీల యజమానులను,ప్రతి ఒక్కరిని బెదిరించి అక్రమాలకు పాల్పడితే వారే స్వచ్ఛందంగా పోలీసు స్టేషన్ కి వెళ్లి కేసులు పెట్టారని అన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లుగా ప్రజలకు అందిస్తున్నామని,ప్రజా ప్రభుత్వంలో హుజూరాబాద్ లో ఏ ఎన్నిక జరిగినా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని,ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయగా దాన్ని జీర్ణించుకోలేని కౌశిక్ రెడ్డి ఆగం ఆగం అవుతున్నారని అన్నారు.ఇకపై హుజూరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ ఉండదని భూస్థాపితమయ్యిందని అన్నారు.

**ముఖ్యమంత్రిపై అనవసరపు వ్యాఖ్యలు చేస్తే సహించం..**

పెద్దవారితో పోల్చుకుంటే పెద్దోడైపోతామని కౌశిక్ రెడ్డి పగటి కలలుకంటున్నాడని,ఎన్నికలైన,ఇతర విషయాల్లో దూరి అనవసరపు ఇష్యూలో కలగచేసుకొని తన పరువు పోగొట్టుకోవడమే కాదు హుజూరాబాద్ పరువు కూడా తీస్తున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు ప్రణవ్.ముఖ్యమంత్రిపై ఇంకోసారి చిల్లర వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.కేసీఆర్ బయటికి వస్తే ఏదో అయిపొద్దని చెప్పే కౌశిక్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బకు ఫార్మ్ హౌస్ కే పరిమితం అయ్యారని,కేసీఆర్ బయటికి వచ్చిన ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చి మళ్ళీ ఫామ్ హౌస్ కే పరిమితం చేశారని గుర్తుచేశారు.పదేళ్లు రాష్ట్రాన్ని చిన్నా బిన్నం చేసి మళ్ళీ అధికారం కోసం వాళ్ళు మాట్లాడే మాటలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

**పోలీసుల విషయంలో కౌశిక్ రెడ్డి తన ప్రవర్తన మానుకోవాలి..**

ఇటీవల వీణవంక సమ్మక్క సారలక్క జాతర విషయంలో పోలీసులపై కౌశిక్ రెడ్డి చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని చట్ట ప్రకారం హైకోర్టు ఆదేశాల మేరకు వారు నడుచుకున్నారని,కౌశిక్ రెడ్డి చెప్పినట్టు వినడానికి,నడవడానికి ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని,ప్రజా ప్రభుత్వమని అన్నారు.ఒక మహిళ అధికారిని పట్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సోషల్ మీడియాలో ట్రోల్ చేయడంపై అతని సంస్కారానికే వదిలేస్తున్నామని అన్నారు.మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోలీసులకు ట్రైనింగ్ ఇస్తా అనడం కాదు ముందుగా మీ కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు ఎవరితో ఎలా మాట్లాడాలో నేర్పలేదాఅని ఈ విషయంలో కౌశిక్ రెడ్డి ట్రైనింగ్ తీసుకోవాలని సూచించారు.
మతం పేరుతో కరీంనగర్ సీపీనీ దూషించింది నిజం కాదా?ఈ విషయంపై కేటీఆర్,హరీష్ రావు బీఆర్ఎస్ స్టాండ్ ఏంటో చెప్పాలి.

కౌశిక్ రెడ్డి ఒక ముస్లిం అధికారినీ పట్టుకొని కులం పేరుతో దూషించింది నిజం కాదా అని,ఈ విషయంపై కేటీఆర్ హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ స్టాండ్ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు ప్రణవ్.బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కేటీఆర్,హరీష్ రావు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు?తక్షణమే హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ సుహాసిని,వైస్ చైర్మన్ అంజలి,కౌన్సిలర్లు,మార్కెట్ చైర్మెన్ లు,దేవాలయ చైర్మెన్ లు,డైరెక్టర్లు,మండల,పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యువజన విభాగం నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,మైనారిటీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందకుంట పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట ఫిబ్రవరి 28..**

ఇల్లందకుంట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట యందు జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ముందుగా పాఠశాలలోని కిచెన్ గార్డెన్ సందర్శించి విద్యార్థులు సాగుచేసిన కూరగాయలు ఆకుకూరలు చూసి విద్యార్థులతో ముచ్చటించడం జరిగినది. తదుపరి పాఠశాలలో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ మోడల్స్ ని చూసి విద్యార్థులను అభినందించారు.






కె. వీణ ప్రణతి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ బాల బాలికలపై లైంగిక వేధింపులు జరిగినట్లయితే కంప్లైంట్ చేసినట్లయితే ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని, మాదక ద్రవ్యాలు వాడకూడదని వాటిని అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని, మైనర్ బాల బాలికలు వాహనము నడిపినట్లయితే చట్టరీత్యా నేరమని, వాహన లైసెన్స్ రావాలంటే 18 సంవత్సరాలు నిండాలని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, హెల్మెట్, వాహన ఇన్సూరెన్స్ అన్ని కలిగి ఉండాలని, బాల కార్మికులు ఎక్కడైనా పనిచేసినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేయడం జరిగినది.

పి.బి. కిరణ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జ్, సబ్ కోర్టు హుజూరాబాద్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న బాల బాలికలపై లేదా గ్రామంలో ఉన్నటువంటి బాలబాలికలపై మహిళలపై లైంగిక వేధింపులు జరిగినట్లయితే ఫోక్సో చట్టం ద్వారా శిక్షించబడతారని అలాగే బాల బాలికలు శ్రద్ధగా చదువుకొని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మాదకద్రవ్యాలు, లైంగిక వేధింపులు, చెడు వ్యసనాలు అలవర్చుకోకూడదని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయని ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ వాటిని ఉపయోగించకూడదని వాట్సాప్ లో వచ్చేటువంటి గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా వచ్చిన ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకోకూడదని, లింకులు ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు చెప్పకూడదని అలా చేసినట్లయితే మన ఫోన్ హ్యాక్ అవుతుందని మనకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్, మన వివరాలు అన్నీ ఎదుటి వ్యక్తికి తెలిసిపోతాయని చాలా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. మీకు తెలిసిన లేదా మీ గ్రామంలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే స్పందించి అట్టి వివాహాలను నిలుపు చేయడానికి ప్రయత్నించాలని మరియు పోలీస్ కి ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ఎట్టి పరిస్థితులలోనూ ఇలాంటి విషయాలను మీ స్నేహితులకు, మీ బంధువులకు ప్రోత్సహించకూడదని తెలియజేశారు.

క్రాంతి కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. ఇల్లంతకుంట గారు మాట్లాడుతూ ముఖ్యంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులందరూ చట్టపరమైనటువంటి అంశాలను తెలుసుకొని ఉండాలని, క్రమశిక్షణగా చదువుకోవాలని, మాదకద్రవ్యాలను వినియోగించకూడదని, చెడు అలవాట్లను ఏర్పర్చుకోకూడదని ఒకవేళ మాదకద్రవ్యాలు వినియోగించినట్లయితే అట్టి వ్యక్తిని అనుమానించి లేదా ఎవరి ద్వారా అయినా తెలుసుకొని మూత్ర పరీక్ష చేసినట్లయితే 30 రోజుల వరకు కూడా అనుమానితుడి మూత్ర పరీక్షలో మాదకద్రవ్యాలు తీసుకున్నట్లయితే తెలుస్తుందని, మైనర్ విద్యార్థులు వాహనం నడపకూడదని ఒకవేళ నడిపినట్లయితే తల్లిదండ్రులపై కఠినమైన శిక్షలు ఉంటాయని, నడిపినటువంటి మైనర్ విద్యార్థికి కూడా శిక్షలు ఉంటాయని తెలియజేశారు.

ఇల్లందకుంట మండల తాసిల్దార్ బి. భాస్కర్, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఇట్టి న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మరియు ఉపాధ్యాయులు కె. జయ ప్రకాష్, సిహెచ్. వేణు, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, కే. సత్యం, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, జె . రాధిక రాణి, లావణ్య , కే. శంకర్, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, ఆర్. దేవేందర్, స్రవంతి, పరమేశ్వర్, విశ్వతేజ మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజెఎఫ్ పెద్దపల్లి జిల్లా అడ్హాక్ కమిటీ కన్వీనర్‌గా నిట్టూరి జీవన్ బాబు నియామకం



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 28:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పెద్దపల్లి జిల్లా అడ్హాక్ కమిటీని పునర్వ్యవస్థీకరించింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అడ్హాక్ కమిటీ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు నిట్టూరి జీవన్ బాబు, కో-కన్వీనర్లుగా పుల్లూరి నర్సింగరావు, తాటిపల్లి రజిత, తుడి నాగరాజును నియమించినట్లు రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేయడం, జర్నలిస్టుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, సభ్యత్వ విస్తరణపై దృష్టి సారించడం ప్రధాన లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర కమిటీ సూచించింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిట్టూరి జీవన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దపల్లి జిల్లాలో టిడబ్ల్యూజెఎఫ్ ను మరింత క్రియాశీలకంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఉద్యోగ బాధ్యతలో శంకర్ సేవలు అభినందనీయం

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని, ఫిబ్రవరి 28 :**



ఉద్యోగ బాధ్యతలో మోసం శంకర్ సేవలు అభినందనీయమని మంథని బస్ డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ కొనియాడారు. శనివారం మంథని బస్ డిపోలో శ్రామిక్ గా విశిష్టమైన సేవలు అందించిన మోసం శంకర్ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా మంథని డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. మోసం శంకర్ 34 సంవత్సరాల ఉద్యోగ బాధ్యతలలో అలుపు లేకుండా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన బాధ్యతల్లో క్రమశిక్షణ, అంకితభావంతో పాటుగా అందరిలో కలివిడిగా ఉంటూ, ఆప్యాయతను పంచారని తెలిపారు. శంకర్ డిపోలో శ్రామిక్ గా పనిచేస్తూనే తన వంతు సహాయంగా సమాజ అభివృద్ధికి తోడ్పాటు చేశారని పేర్కొన్నారు. మంచికి మారుపేరుగా నిలిచిన శంకర్ తన ఉద్యోగ ధర్మాన్ని ఏనాడు మర్చిపోలేదని తెలిపారు. పదవికి మాత్రమే విరమణ సేవకు కాదని, పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఆయనకు, వారి కుటుంబానికి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు, అష్టైశ్వర్యాలతో తులతూగేల ఆశీర్వదించాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో సిటిఐ ఏంజెల్, గ్యారేజ్ ఇన్చార్జి ఇక్బాల్, సూపర్డెంట్ జ్యోతి, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్, సామాజిక సేవా కార్యకర్త లోడి మల్లేశం, డిపో నాయకులు వెంగళ దాసు ఐలయ్య, గంగపుత్ర సంఘం నాయకులు గంధం రాజేందర్, అంకరి ప్రకాష్, గంధం శంకర్, గంధం వెంకటస్వామి, దొంగరి ప్రకాష్, అంకరి శివ, బిజెపి సీనియర్ నాయకులు బోయిని నారాయణ లతో పాటు అధిక సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మారుతి నగర్‌లో విస్తృత పరిశుభ్రత కార్యక్రమం...

**- పాల్గొన్న కౌన్సిలర్ కొలుగూరి సురేష్...**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 28...**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయిలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ కొలుగూరి సురేష్ ముందుండి నాయకత్వం వహిస్తూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి స్వయంగా శుభ్రత పనుల్లో పాల్గొన్నారు. ఉదయం వేళ నుంచే ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ప్రాంతంలోని ప్రధాన వీధులు, అంతర్గత గల్లీలు, డ్రైనేజీలు, ఖాళీ స్థలాలు తదితర ప్రాంతాల్లో సమగ్ర శుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త కుప్పలను తొలగించడం, నిల్వ నీటిని తొలగించడం, మురుగు కాల్వలను శుభ్రపరచడం, రోడ్ల పక్కన పెరిగిన ముల్లు మొక్కలను తొలగించడం వంటి పనులు మున్సిపల్ సిబ్బంది చురుకుగా నిర్వహించారు. కౌన్సిలర్ స్వయంగా కార్మికులను ప్రోత్సహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షించారు. పరిశుభ్రత కార్యక్రమం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను రోడ్లపై వేయకుండా ఇంటి వద్దనే చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ కొలుగూరి సురేష్ మాట్లాడుతూ, "పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది. మన ప్రాంతం శుభ్రంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయి. మున్సిపల్ కార్మికులు ప్రతి రోజు వర్షం, ఎండలను లెక్కచేయకుండా కష్టపడి పని చేస్తున్నారు. వారి సేవలను ప్రతి పౌరుడు గౌరవించాలి" అని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, తడి-ఎండు చెత్తను వేరు చేసి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
మారుతి నగర్‌ను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటి ముందు పరిశుభ్రత పాటించడంతో పాటు డ్రైనేజీల్లో చెత్త వేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచడం అత్యవసరమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ సేవాభావాన్ని చాటిచెప్పారు. స్థానిక యువత, మహిళలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శుభ్రత కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు కలిసి పనిచేయడంతో ప్రాంతం మొత్తం పరిశుభ్రంగా మారింది.
పరిశుభ్రమైన జమ్మికుంట నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు. ఇలాంటి పరిశుభ్రత కార్యక్రమాలు తరచుగా నిర్వహించి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# కోరపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 28**



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మండలం లోని కోరపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం రోజున సైన్స్ మేలాను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీ నివాస్ రెడ్డి అధ్యక్షతన సివి రామన్ చిత్ర పటానికి పూలమాల అలంకరించి అందరు ఉపాధ్యాయులు పూలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఇట్టి జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి కోరపల్లి ప్రాథమిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం ముఖ్యఅతిథిగా, న్యాయ నిర్ణేతగా విచ్చేసి విద్యార్థులు తయారు చేసినటువంటి ఎగ్జిబిట్లను పరిశీలించి అందులో నుండి నాలుగు ఉత్తమ ఎగ్జిబిట్లను ఎంపిక చేశారు. ప్రాథనోపాధ్యులు, ఉపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులను విద్యార్థులను అభి నందించారు. అనంతరం ఉత్తమ ఎగ్జిబిట్లను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు శ్రీ పెండెం శ్రీనివాస్, బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు
శ్రీ రవి కాంత్ రాజు గైడ్ టీచర్లుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఫోన్--వాట్సాప్ సందేశానికి వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్

**- హరితనగర్‌లో సమస్యల పరిష్కారానికి హామీ..**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 28**




జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 26వ వార్డు హరితనగర్ ప్రాంతానికి చెందిన మరుముల్లా శ్రీవేణి తన కుటుంబ సమస్యలను ఫోన్ వాట్సాప్ సందేశం ద్వారా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దృష్టికి తీసుకువచ్చారు. తాము నివసిస్తున్న గృహ పరిసర ప్రాంతంలో సరైన విద్యుత్ దీపాల ఏర్పాటు లేకపోవడం, రోడ్డు సదుపాయం లేకపోవడం, డ్రైనేజీ నిర్మాణం పూర్తిగా లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ప్రత్యేకంగా తన తండ్రి క్యాన్సర్ రోగి కావడంతో తరచూ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వస్తోందని, కానీ రోడ్డు లేకపోవడం వల్ల రాత్రివేళల్లో, వర్షాకాలంలో ప్రయాణం చాలా కష్టంగా మారుతోందని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందేశాన్ని గమనించిన చైర్మన్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం స్వయంగా హరితనగర్ ప్రాంతాన్ని సందర్శించిన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అర్థం చేసుకున్నారు. సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీధి దీపాల ఏర్పాటు, రోడ్డు సదుపాయం కల్పన, డ్రైనేజీ నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా నిర్భయంగా తనను సంప్రదించాలని తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. "ప్రజల ఇబ్బందులు మా ఇబ్బందులే. ముఖ్యంగా అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు మున్సిపాలిటీ అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు.
స్థానిక కౌన్సిలర్ దిడ్డి రాము మరియు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఈ సందర్శనలో పాల్గొని సమస్యల పరిష్కారానికి సహకరిస్తామని తెలిపారు. హరితనగర్ వాసులు చైర్మన్ తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.
మొత్తంగా ఒక సాధారణ వాట్సాప్ సందేశానికి స్పందించి ప్రత్యక్షంగా ప్రాంతాన్ని సందర్శించడం ద్వారా మున్సిపల్ చైర్మన్ ప్రజా సమస్యల పట్ల ఉన్న తన నిబద్ధతను మరోసారి చాటిచెప్పారు. ప్రజల అవసరాలపై వెంటనే స్పందిస్తూ జమ్మికుంట అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.




# సిమ్ లేకుంటే వాట్సప్ బంద్.. 1 నుంచి ఈ రైల్వే యాప్ క్లోజ్!

ఇంటర్నెట్ డెస్క్: ప్రతినెలా క్యాలెండర్ మారడంతో పాటు ఆర్థికపరంగా కొన్ని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ముఖ్యం. అలా మార్చి ఒకటి నుంచి కొన్ని మార్పులు రాబోతున్నాయి. సిమ్ బైండింగ్, యూపీఐకి సంబంధించిన రూల్స్ ఈ జాబితాలో ఉన్నాయి.

వాట్సప్ బంద్: వాట్సప్, టెలిగ్రామ్, సిగ్నల్, అరట్టై వంటి కమ్యూనికేషన్ యాప్స్‌నకు సిమ్ కార్డు బైండింగ్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్రం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. మార్చి 1 నుంచి ఈ రూల్స్ అమల్లోకి రానున్నాయి. ఫోన్‌లో సిమ్‌కార్డు లేకపోయినా లేదా సిమ్ తొలగించినా యాప్ సేవలు ఆటోమేటిక్‌గా ఆగిపోతాయి. ఆయా యాప్‌లను వెబ్‌బ్రౌజర్‌లో ఉపయోగిస్తే ప్రతి 6 గంటలకు ఒకసారి లాగౌట్ అవుతుంది. సైబర్ మోసాలను అరికట్టే ఉద్దేశంతో ఈ రూల్స్ తీసుకొచ్చింది.

యూటీఎస్ సేవలు నిలిపివేత: జనరల్ టికెట్లు, ప్లాట్‌ఫామ్ టికెట్ల బుకింగ్ కోసం రైల్వే శాఖ గతంలో తీసుకొచ్చిన యూటీఎస్ యాప్ మార్చి 1 నుంచి నిలిచిపోనుంది. ఈ సేవలన్నీ రైల్వేశాఖ కొత్తగా తీసుకొచ్చిన రైల్‌వన్ యాప్‌లో లభ్యమవుతాయి. యూటీఎస్ ఆర్–వాలెట్‌లోని నగదు ఉంటే రైల్‌వన్ యాప్‌నకు బదిలీ అవుతుంది.యూపీఐకి బయోమెట్రిక్: యూపీఐ చెల్లింపులు మరింత సురక్షితం కానున్నాయి. పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిపేటప్పుడు పిన్‌తో పాటు బ్యాంకులు అదనంగా బయోమెట్రిక్ లేదా ఇతర ఆథరైజేషన్‌ను అడగనున్నాయి. దీంతో మోసాలను అరికట్టొచ్చు.

1600 సిరీస్: బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ వినియోగదారులకు చేసే ఫోన్‌కాల్స్ '1600 సిరీస్' నంబరును వినియోగించాలని ట్రాయ్ స్పష్టంచేసింది. బ్యాంకులు ఇప్పటికే దీన్ని అమలు చేస్తున్నాయి. మార్చి 1 నుంచి ఎన్‌బీఎఫ్‌సీలు, మార్చి 15 నుంచి స్టాక్‌బ్రోకర్ల నుంచి వచ్చే కాల్స్ కూడా ఈ సిరీస్ నుంచే రానున్నాయి. బ్యాంకుల పేరిట సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను అరికట్టేందుకు ట్రాయ్ ఈ నిర్ణయం తీసుకుంది.

# పెట్టుబడుల్లో నిలకడ ఉండాలి



'ఫండ్లలో పెట్టుబడులు పెట్టినప్పుడు గతంలో ఇచ్చిన రాబడులను చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు మన జీవితంలో చేసే అతి ఖరీదైన ఫండ్‌గా మిగిలిపోతుంది. రాబడి వెంట పరుగులు తీయడం బాగానే ఉన్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. నిలకడగా పెట్టుబడులు పెట్టడం విసుగు తెప్పించేలా ఉన్నా, అది ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.' అని సూచిస్తున్నారు ఎడిల్‌వైజ్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈఓ రాధికా గుప్తా. ఫండ్ల పెట్టుబడుల తీరుపై పలు సూచనలు చేశారు. అవేమిటంటే..

మార్కెట్లలో వచ్చే దిద్దుబాట్లు బోర్డు ఎగ్జామ్స్ లాంటివి. అవి కొంత కష్టంగానే అనిపిస్తాయి. కానీ, అద్భుతమైన గురువుల్లా పనిచేస్తాయి. మనకు పెట్టుబడుల విధానాన్ని నేర్పుతుంటాయి. రిటెయిల్ మదుపరులు ఈ విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళిక: ముందుగా మీ ఆర్థిక పరిస్థితి అవసరాలను అంచనా వేసుకొని, ఒక ప్రణాళికను రాసుకోండి. ఇందులో ప్రధానంగా నాలుగు అంశాలు ఉండాలి.

1) ఆదాయం–ఖర్చులు
2) ప్రస్తుత పెట్టుబడులు–అప్పులు
3) భవిష్యత్తు లక్ష్యాలు, వాటికి పట్టే సమయం
4) నష్టభయం భరించే సామర్థ్యం.

తొందరపాటు తగదు: షేర్లలో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు పోర్ట్‌ఫోలియోను నిర్మించాలా? వెండి కొనాలా? పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) వైపు వెళ్లాలా? అని తొందరపడి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవద్దు. మార్కెట్లలో మీరు పూర్తిగా నిలదొక్కుకునే వరకూ ఈ నిర్ణయాలన్నింటినీ వాయిదా వేసుకోండి.

అవగాహన పెంచుకోండి: చాలామంది కనీస ఆర్థిక అవగాహన లేకుండా ఫండ్లు కొనుగోలు చేయాలనుకుంటారు. ఈత రాకుండా నీటిలో దూకడం ఎలాంటిదో ఇదీ అలాంటిదే. ముందుగా పెట్టుబడుల విషయంలో ప్రాథమిక విషయాలు నేర్చుకోండి.

నిపుణుల సలహాలు తీసుకోండి: మీ వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళికతో మంచి వ్యక్తిగత ఆర్థిక నిపుణుడిని సంప్రదించండి. అవసరమైతే పలువురితో మాట్లాడి, మీకు తగిన, సౌకర్యంగా అనిపించే వ్యక్తిని ఎంచుకోండి.

ఇప్పుడే ప్రారంభించండి: ఇంకా పెట్టుబడులు ప్రారంభించని వారికి ఇదే సరైన సమయం. ఇప్పటికే మొదలుపెట్టి, తప్పులు చేసి ఉంటే, ఆందోళన చెందకండి. 2008 ఆర్థిక సంక్షోభం కూడా కొందరు మేధావులు చేసిన తప్పుల వల్లే వచ్చింది. మీరూ కొన్ని తప్పులు చేయొచ్చు. వాటి నుంచి పాఠాలు నేర్చుకొని, ముందుకు సాగండి.

భయాందోళనలు వద్దు: మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు భయంతో నిర్ణయాలు తీసుకోవద్దు. గత నెలరోజులుగా ఈక్విటీలు, డెట్, కమొడిటీ మార్కెట్ల కదలికలు మదుపరుల సహనానికి పెద్ద పరీక్షగా నిలిచాయి. ఇలాంటి తుపాను సమయంలో అనవసర వార్తలకు దూరంగా ఉండండి. ముందుగా ఆస్తుల కేటాయింపు విషయాన్ని చూడండి. ఆందోళనతో తీసుకునే చర్యలు నష్టాన్ని మిగులుస్తాయి.

## ఆరోగ్య బీమా ఎం అత్యవసర నిధి..ఏది సరైంది?




ఏ కుటుంబానికైనా ఆర్థిక ప్రణాళికలో ఆరోగ్యమనేది చాలా కీలకమైన విషయం. ఎందుకంటే, ఎవరైనా అనారోగ్యానికి గురయితే ఖర్చు ఎంతవుతుందో పూర్తిగా అంచనా వేయలేరు. సందర్భం ఏదయినా ఒకేసారి ఎక్కువ నగదు మొత్తం కూడా ఎవరి వద్ద ఉండదు. అలాంటప్పుడు ఆరోగ్య బీమా ఉండడం ఎనలేని సహాయకారిగా ఉంటుంది. ఊహించని వైద్య ఖర్చులకు వ్యతిరేకంగా సమగ్ర ఆర్థిక రక్షణను అందించడానికి ఆరోగ్య బీమా మెరుగ్గా పనిజేస్తుంది. అయితే, ఆరోగ్య బీమా ఉన్నప్పటికీ కొన్ని ఖర్చులు సొంతంగా భరించవలసి రావచ్చు. అటువంటప్పుడు మనం సమకూర్చుకున్న అత్యవసర నిధి కూడా ఆర్థికంగా ఎంతో చేయూతనిస్తుంది. ఆరోగ్య బీమా, అత్యవసర నిధి గురించి కొన్ని ముఖ్యమైన విషయాలను తెలుసుకుందాం.

### బీమా, అత్యవసర నిధి

ఆరోగ్య బీమా సాధారణ, ప్రధాన వైద్య ఖర్చుల నుంచి విస్తృత రక్షణను అందిస్తుంది. అయితే, అత్యవసర నిధి ఊహించని ఖర్చులు లేదా కవరేజ్‌లో అంతరాలకు భద్రతా వలయంగా పని చేస్తుంది. ఆర్థిక నిపుణులు సాధారణంగా 3–6 నెలల విలువైన జీవన వ్యయాలకు సరిపడా (అత్యవసర) నిధిని ఆదా చేయాలని సిఫార్సు చేస్తారు. అయితే, ప్రత్యేకంగా ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చులు విస్తృతంగా ఉంటాయి. కాబట్టి, అధిక మొత్తంతో కూడిన కొన్ని అత్యవసర ఖర్చులు కవరవ్వడానికి ఈ నిధిని పెంచుకోవడం కూడా చాలా అవసరం.

### నిధితో అదనపు ఖర్చులు

కొన్ని విధానాలు లేదా చికిత్సలు పూర్తిగా ఆరోగ్య బీమా పరిధిలో కవరవ్వకపోవచ్చు. ఇది ఊహించని ఖర్చులకు దారితీస్తుంది. మీరు నెట్‌వర్క్ ఆసుపత్రుల వెలుపల చికిత్స తీసుకుంటే, ఆసుపత్రి బిల్లులు సొంతంగా చెల్లించి క్లెయిం రీయింబర్స్‌మెంట్ కోసం వేచి ఉండవలసి ఉంటుంది. బీమా పత్రాలు, క్లెయింలను మేనేజ్ చేయడం కొన్నిసార్లు సంక్లిష్టంగా ఉండొచ్చు, సమయం కూడా పట్టొచ్చు. ఇంకా, పేషెంట్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు కొన్ని అదనపు ఖర్చులు కూడా ఆర్థికంగా ఇబ్బందులకు గురిజేస్తుంటాయి. ఇలాంటప్పుడు అత్యవసర నిధి ఉండడం వల్ల కొంత వరకు తాత్కాలిక ఉపశమనాన్నిస్తుంది. మందులను కొనడం, మీ పాలసీ కింద కవరవ్వని పరీక్షలకు నగదు చెల్లించడం లేదా ప్రత్యామ్నాయ చికిత్సలు వంటి బీమా పరిధిలో లేని అనేక ఖర్చులకు అత్యవసర నిధిని ఉపయోగించవచ్చు.

### చిన్న క్లెయింలు

ఆరోగ్య బీమా ఉన్నప్పుడు చాలా మంది ప్రతి చిన్న అనారోగ్యానికి బీమాపై ఆధారపడుతుంటారు. కానీ, ఇలాంటి వాటిని క్లెయిం చేసినప్పుడు పునరుద్ధరణ సమయంలో అదనంగా వచ్చే బీమా కవరేజ్/రెస్టోరేషన్ వంటి ప్రయోజనాలను కోల్పోతారు. కాబట్టి, తక్కువ ఖర్చు గల అనారోగ్యాలకు క్లెయిం చేయకుండా ఆ ఖర్చులకు అత్యవసర నిధిని ఉపయోగించొచ్చు. దీనివల్ల బీమా పునరుద్ధరణ సమయంలో ప్రీమియం పెరగకుండా ఉండడంతో పాటు అదనపు ప్రయోజనాలు కూడా లభించే అవకాశముంటుంది.

### నిధిపై మాత్రమే ఆధారపడితే..

కేవలం అత్యవసర నిధిపై మాత్రమే ఆధారపడితే కొన్ని కీలకమైన సమయాల్లో చాలా ఆర్థిక ఇబ్బందులు కూడా ఏర్పడే అవకాశం ఉంది. ఆసుపత్రిలో చేరడం వల్ల నిధి తగ్గితే, దాన్ని త్వరగా పూరించడం కష్టమైన పని. ఆరోగ్య ఖర్చులు పెరగడం వల్ల, మీ ప్రస్తుత అత్యవసర నిధి కొన్ని సంవత్సరాల తర్వాత సరిపోకపోవచ్చు. మీరు లిక్విడ్ రూపంలో అత్యవసర నిధిని ఉంచుతున్నందున, దాన్ని ఇతర అవాంఛిత ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించే అవకాశముంది. అలాంటప్పుడు నిధి బాగా తగ్గిపోయే/తుడిచిపెట్టుకుపోయే అవకాశముంటుంది.

సీనియర్ సిటిజన్లు పదే పదే ఆసుపత్రిలో చేరే అవకాశం ఎక్కువగా ఉండడం వల్ల కేవలం అత్యవసర నిధిపై పూర్తిగా ఆధారపడడం అంత మంచిది కాదు. ఇంకా సీనియర్లకు ఆదాయం ఉండదు కాబట్టి, అత్యవసర నిధిని సమకూర్చుకోవడం కూడా ఇబ్బందే.

### ఆరోగ్య బీమా

ఇది ఆసుపత్రిలో చేరడం, శస్త్రచికిత్సలు, డే–కేర్ విధానాలు, అంబులెన్స్ ఖర్చులు, కొన్నిసార్లు ఆసుపత్రిలో చేరడానికి ముందు/తర్వాత ఖర్చులను కూడా కవర్ చేస్తుంది. మీ బీమా హామీ మొత్తాన్ని బట్టి వైద్య బిల్లులు రూ.5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ కూడా బీమా కవర్ చేస్తుంది. ఇది 80ఊ పన్ను ప్రయోజనాలతో లభిస్తుంది.

## తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు (+శీశ్రీస ాఆశ్రీజవతీ ఞ్వ ఎశీఝఎ) ఎలా ఉన్నాయో చూడండి..

బంగారం గురించి..

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ , బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది.

నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది.

బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది.

కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది.

కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్‌టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.

**బంగారం వెండి — 28న ముగింపు**

| | బంగారం (24క్యా) | ఆర్నమెంట్ (22క్యా) | వెండి (కిలో) |
|---|---|---|---|
| హైదరాబాద్ | 1,70,550 | 1,55,050 | 2,90,070 |
| విజయవాడ | 1,62,620 | 1,51,288 | 2,88,000 |
| ప్రొద్దుటూరు | 1,61,000 | 1,48,120 | 2,77,000 |
| రాజమహేంద్రవరం | 1,68,710 | 1,54,650 | 3,20,000 |
| విశాఖపట్నం | 1,68,700 | 1,54,650 | 2,88,000 |
| తమిళనాడు | ----- | 1,55,500 | 3,20,000 |

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131